


# కాళోజీ సేవలు చిరస్మరణీయం

» జయంతి కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్



కాళోజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ అనుదీప్

ఖమ్మం కలెక్టరేట్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రజా చైతన్యమే లక్ష్యంగా మహాకవి కాళోజీ నారాయణరావు రచనలు సాహితీవేత్తగా సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి అని, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడని కొనియాడారు. వైతాళికుడు కాళోజి అని అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావును యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతిబాయి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నవీన్ బాబు, కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, తదితరులు

# కమ్యూనిస్టు పార్టీలకు మరణం లేదు

» సూర్యచంద్రులు ఉన్నంత వరకు ఉంటాయి
» అంతం చేస్తామని బీజేపీ పగటి కలలు కంటోంది
» 'సురవరం' సంతాప సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

7

# అక్కడా ఇక్కడా ఉంటాం!



» పల్లెవాసులకు పట్టణాల్లో.. పట్టణాల్లో ఉంటున్న వారికి పల్లెల్లో ఓట్లు
» అవకాశం వస్తే ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలువురి ప్రయత్నాలు




"ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి కనిపిస్తోంది. ఇందుకోసం కసరత్తు చేస్తున్న యంత్రాంగం ఇటీవల ఓటర్ల ముసాయిదా జాబితాలను ప్రదర్శనకు పెట్టింది. ఈ క్రమంలో తప్పుల్లేకుండా జాబితా రూపొందించామని అధికారులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులున్నాయి. కొందరు కార్పొరేషన్‌తో పాటు మునిసిపల్ ఓటర్లు సమీప గ్రామాల్లో పంచాయతీ ఓటర్లుగా నమోదవగా.. కొందరు సమీప పంచాయతీ ఓటర్లు మునిసిపల్ పట్టణాల్లో కూడా నమోదవుతున్నారు. దీంతో ఒకరికే రెండుచోట్ల ఓట్లు ఉంటున్నట్టు స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఖమ్మంతో పాటు కొత్తగూడెం, సత్తుపల్లి, మధిర, వైరా, ఇల్లెందు, కల్లూరు, భద్రాచలం, మణుగూరు, పాల్వంచ వంటి పట్టణాల్లో నివాసం ఉంటున్న వారిలో చాలామందికి సొంత గ్రామాల్లోనూ ఇళ్లు, పొలాలు, స్థలాలు ఉంటున్నాయి. బ్యాంకు, వ్యవసాయ రుణాలు తీసుకుంటున్నారు. వృద్ధాప్య పింఛన్ల వంటి వాటికి అర్హులుగా ఉండేందుకు అక్కడ ఓటర్లుగా కొనసాగుతున్న వారున్నారు. ఇదిలా ఉంటే కొందరైతే పట్టణాల్లో నివాసం ఉంటూ.. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు, అవకాశం వస్తే పోటీ చేసేందుకు ఓటర్లుగా కొనసాగుతున్నట్టు తెలుస్తోంది."

**ఖమ్మం** జిల్లాలో 571 పంచాయతీలు 5,124వార్డులు.. 8,02,690 మంది ఓటర్లున్నారు. ఎంపీటీసీలు 283, జడ్పీటీసీలు 20 ఉన్నాయి. ఖమ్మం జిల్లా పరిధిలో ఖమ్మం కార్పొరేషన్‌తో పాటు వైరా, సత్తుపల్లి, మధిర పాత మునిసిపాలిటీలు కాగా కల్లూరు, ఏదులాపురం కొత్త మునిసిపాలిటీలుగా రూపాంతరం చెందాయి. జిల్లాలో పంచాయతీ ఓటర్ల సవరణలో 1,048 అభ్యంతరాలు రాగా అందులో రెండుచోట్ల ఓటర్లుగా ఉన్నారని ఫిర్యాదులు వచ్చాయి. వాటిని అధికారులు పరిష్కరించారు.

ఖమ్మం, సెప్టెంబరు 9 ( ఆంధ్రజ్యోతి ప్రతినిధి )

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా అధికారులు ఇటీవల ప్రచురించిన ఓటర్ల జాబితాల్లో లోపాలు స్పష్టమవుతున్నాయి. తప్పులు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో భిన్నమైన పరిస్థితులున్నాయి. కొంతమంది కార్పొరేషన్‌తో పాటు మునిసిపల్ ఓటర్లు సమీప గ్రామాల్లో పంచాయతీ ఓటర్లుగా నమోదు కాగా.. కొందరు సమీప పంచాయతీ ఓటర్లు మునిసపిల్ పట్టణాల్లో కూడా నమోదై ఉన్నారు. 'మేం అక్కడా ఉంటాం.. ఇక్కడా ఉంటాం..' అన్న రీతిలో రెండుచోట్ల ఓట్లు కలిగి ఉంటున్నారు. పిల్లల చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర అవసరాల కోసం జిల్లాల కేంద్రాలైన ఖమ్మం, కొత్తగూడెంతో పాటు ఇరు జిల్లాల్లోని సత్తుపల్లి, మధిర, వైరా, ఇల్లెందు, కల్లూరు, భద్రాచలం, మణుగూరు, పాల్వంచ లాంటి పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో వారికి స్వగ్రామాల్లో కూడా ఇళ్లు, స్థలాలు, ఆస్తులు ఉంటున్నాయి. బ్యాంకు, వ్యవసాయ రుణాలు, వృద్ధాప్య పింఛన్లు లాంటివి వినియోగించుకుంటున్నారు.

**వేర్వేరుగా ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో..**

కార్పొరేషన్, మునిసపిల్, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లకు ఎన్నికలు వేర్వేరుగా వస్తున్నందున ఎక్కడ వీలుంటే అక్కడ వేయొచ్చు అనే కోణంలో చాలామంది రెండు చోట్ల ఓట్లు ఉంచుతున్నారు. ముఖ్యంగా పంచాయతీలు, పరిషత్ ఎన్నికల్లో బలాబలాలు తారుమారయ్యే అవకాశాలు ఉండడంతో స్థానికంగా ఉండే అన్ని పార్టీల నాయకులు కూడా తమ గ్రామం నుంచి బయటకు వెళ్లి స్థిరపడిన వారి ఓట్లపై అభ్యంతరాలు తెలపడం లేదు. ఇదిలా ఉంటే ఎన్నికల అధికారులు ఇంటింటి సర్వే చేసి నా.. ఓటర్లు ఇక్కడే నివాసం ఉంటున్నట్టుగా ఆధారాలు, ధ్రువీకరణలు చూపుతున్నారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో తామున్న చోటే ఓటు వేస్తున్న వారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం స్వగ్రామాల బాట పడుతున్నారు.

**సజావుగా సాగని 'డబుల్' తొలగింపు..**

ఎన్నికల నియమావళి ప్రకారం డబుల్ ఓటర్లను తొలగిస్తామని చెబుతున్నా.. ఈ ప్రక్రియ సజావుగా జరగడంలేదు. క్షేత్రస్థాయిలో

( ... మిగతా 6వ పేజీలో )

**భద్రాద్రి** కొత్తగూడెం జిల్లాలో 23మండలాలకుగాను 471 పంచాయతీలున్నాయి. వాటిల్లో 4,168 వార్డులుండగా.. 6,69,048 మంది ఓటర్లున్నారు. వారిలో 3,25,045 మంది పురుషులు, 3,43,979 మంది మహిళలు, 24 మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. ఇటీవల ప్రకటించిన తుదిజాబితాపై 1,028 అభ్యంతరాలు వచ్చాయి.

# అభివృద్ధిలో ముందుకు..

» మధిర రాష్ట్రానికే ఆదర్శం కాబోతుంది
» మౌలిక వసతుల ఏర్పాటుతోనే గ్రామీణాభివృద్ధి సాధ్యం
» ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
» పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

ఎర్రుపాలెం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తమ ప్రజా ప్రభుత్వం ద్వారా ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ.. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద సుమారు రూ.4కోట్లతో ఎర్రుపాలెం, పెద్దగోపవరం, బుచ్చిరెడ్డిపాలెం, బనిగండ్లపాడు, అయ్యవారిగూడెం గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. పెద్దగోపవరం గ్రామంలో రూ.12లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం, విద్యానగర్‌లో రూ.20లక్షలతో పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో రాబోయే 50 ఏళ్లకు సరిపడా అభివృద్ధిని

( ... మిగతా 6వ పేజీలో )

# అభివృద్ధి, సంక్షేమం దిశగా..

» రెండు కళ్లలా పాలన కొనసాగిస్తున్నాం
» రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
» కూసుమంచి మండలంలో పలు పనులకు శ్రీకారం



కూసుమంచిలో సాండ్ బజార్‌ను ప్రారంభిస్తున్న పొంగులేటి

కూసుమంచి, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లా ఇందిరమ్మ పాలన సాగుతోందని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మం త్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి మంగళవారం ఆయన కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పను లకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్టు తెలిపారు. పేదవారికి కష్టం కలగకుండా ప్రభుత్వం ఆదు కుంటోందని, పేదవారికి ఇచ్చిన ప్రతీమాటను ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్ని పథకాలు అమలు చేస్తున్నా. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు.

**ఇసుక బజార్ ప్రారంభం**

కూసుమంచి తహసీల్దార్ కార్యాలయంలో ఇసుక బజార్ ప్రారంభించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువధరకు ఇసుక అందించాలని సదుద్దేశ్యంతో టన్ను గోదావరి ఇసుకను రూ.1100కే అందించనున్నట్టు తెలిపారు. స్థానికులకు ఇక్కడ రూ.1300కు విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడ తప్పులు జరగకుండా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నతప్పులు జరిగినా ఉపేక్షించనని

( ... మిగతా 6వ పేజీలో )

# మున్నేరు రక్షణ గోడలను సకాలంలో పూర్తి చేయాలి

» పనుల నాణ్యతలో రాజీ పడొద్దు
» క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ బుచ్చారెడ్డి



మున్నేరు గోడ పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ బుచ్చారెడ్డి, తదితరులు

ఖమ్మం కలెక్టరేట్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : 'మున్నేరు రక్షణ గోడలను నాణ్యతాయుతంగా నిర్మించాలని.. నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని నాణ్యతాప్రమాణాల పరిశీలన పర్యవేక్షణ అధికారి (క్యూసీ ఎస్ఈ) బుచ్చారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఖమ్మం మున్నేరుకు ఇరువైపులా నిర్మిస్తున్న రక్షణ గోడల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పనులు సంతృప్తిగా సాగుతున్నా నాణ్యతలో రాజీ పడొద్దని ఆయన సూచించారు. నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలన్నారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు 15, 16ప్యాకేజీ పనులను పరిశీలించారు. డోర్నకల్ మండలం గార్ల సమీపంలో నిర్వహిస్తున్న సీతారామ కాలువ 14వ ప్యాకేజీ పనులను కూడా ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట క్వాలిటీ కంట్రోల్ అధికారులు ఈఈ వెంకటరమణారావు, బాలకృష్ణ, డీఈ చంద్రమోహన్, లక్ష్మారావు, ఖమ్మం నీటిపారుల శాఖ ఎస్ఈ మంగళపూడి వెంకటేశ్వర్లు, సింగరేణి డీఈ వెంకన్న, ఖమ్మం డీఈ ఉదయ్‌ప్రతాప్, ఖమ్మం రూరల్ డీఈ రాజేష్ తదితరులున్నారు.

# ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు రేటింగ్స్

» ఆరు అంశాలపై ప్రత్యేక కమిటీ పరిశీలన
» జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి స్థానాలు
» జాతీయంగా ఎంపికైతే రూ.లక్ష ప్రోత్సాహం
» ఈ నెల 30 వరకు దరఖాస్తులు..
» జిల్లా నుంచి 1,667 పాఠశాలలు
» వివరాలు వెల్లడించిన మొబిలైజింగ్ అధికారి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

ఖమ్మం ఖానాపురం హవేలి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఆరు అంశాల ఆధారంగా స్వచ్ఛ ఏవమ్ హరిత్ విద్యాలయ రేటింగ్స్ అందించనున్నారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ కమ్యూనిటి మొబిలైజింగ్ అధికారి ప్రవీణ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. మంగళవారం నగరంలోని ఎన్ఎస్‌సీ పాఠశాలలో ఎంఈవోలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌హెచ్‌వీఆర్ రేటింగ్స్ ద్వారా పాఠశాలలు శుభ్రతలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణ, నీటి వినియోగం, శానిటేషన్, విద్యార్థుల ఆరోగ్య భద్రత అంశాలలోను ప్రత్యేక గుర్తింపు పొందే పాఠశాలలకు ప్రత్యేక కమిటీ అక్టోబరులో జిల్లాలో పర్యటించి పాఠశాలల తీరులను పర్యవేక్షిస్తారన్నారు. దీనికి సంభందించి పాఠశాలలు ఈ నెల 30 కల్లా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ రేటింగ్స్‌లో ఖమ్మం జిల్లాను రాష్ట్ర, జాతీయ స్థాయి రేటింగ్స్ , అవార్డులు అందేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. దేశ వ్యాప్తంగా 200 పాఠశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు రూ.లక్ష నగదు ప్రోత్సాహకంతో పాటు సంబంధిత ఉపాధ్యాయులను మూడు రోజుల పాటు దేశవ్యాప్తంగా ఉన్న విహార కేంద్రాల సందర్శనకు తీసుక వెళ్లనున్నారని తెలిపారు. కమిటీ తనిఖీల్లో 3స్టార్ వచ్చిన పాఠశాలలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారన్నారు. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో 4, 5 స్టార్ వచ్చిన వాటిని జాతీయస్థాయికి ఎంపిక చేస్తారని, 35 నుంచి 50 పాయింట్లున్న పాఠశాలలకు 2 స్టార్, 50 నుంచి 74 పాయింట్లు వచ్చిన పాఠశాలలకు 3స్టార్, 75నుంచి 89 ఉన్న పాఠశాలలకు 4స్టార్, 90 నుంచి 100 పాయింట్లు ఉన్న పాఠశాలలకు 5స్టార్ రేటింగ్స్ ఇస్తారని తెలిపారు. యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో 60ప్రశ్నలకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యాలు ఇచ్చే సమాధా నాలను బట్టి రేటింగ్స్ ఇస్తారు. జిల్లాలో మొత్తం 1,667 పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని తెలిపారు. 60 ప్రశ్నలకు 120 మార్కులు ఉంటాయని, 100 మార్కులు దాటిన వాటికి 5స్టార్ రేటింగ్స్ ఇస్తారన్నారు. ఇక రిజిస్ట్రేషన్ విధానం, వివరాల నమోదు, స్వచ్ఛ అంచనా ప్రక్రియ లాంటి అశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్ రంగారెడ్డి, శ్రీనివాసరావు, ఎంఈవోస్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురిని బలి తీసుకున్న వాటర్ ట్యాంక్



తులసీరాం, కాకా మహేష్, ఇస్సాక్ మృతదేహాలు

వివరాలు : 6లో

» చర్ల మండలం ఉంజుపల్లిలో భగీరథ ట్యాంక్ నిర్మాణ పనులు..
» డీజిల్ మోటార్ ఆన్ చేసేందుకు లోపలికి దిగిన కార్మికుడు
» ఊపిరి ఆడక కేకలు.. అతన్ని కాపాడేందుకు దిగిన మరో ఇద్దరు
» ముగ్గురికీ సాయం చేసేందుకు వెళ్లిన స్థానిక వ్యక్తి..
» ముగ్గురి మృతి.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఒకరు..

# ఖమ్మం మార్కెట్‌కు కొత్త పత్తి

» క్వింటా ధర రూ.6,611

6

# రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

» ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ
» ఎర్రుపాలెం మండలం తక్కెళ్లపాడులో ఘటన
» మృతులది ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల

7

# జేకే-5 ఓసీలో నిలిచిన ఉత్పత్తి

» 56 మంది కార్మికుల బదిలీకి రంగం సిద్ధం ..?


ఇల్లెందులో ఉత్పత్తి నిలిచిపోయిన ఓపెన్‌కాస్ట్ గని

ఇల్లెందు, సెప్టెంబరు 9, (ఆంధ్రజ్యోతి): ఇల్లెందు ఏరియాలో నూతనంగా ప్రారంభించనున్న పూసపల్లి ఓపెన్‌కాస్ట్ మైన్ ఏర్పాటు, బొగ్గు ఉత్పత్తుల ప్రారంభం ప్రశ్నార్థకంగా మారడంతో, ఉత్పత్తి నిలిచిపోయిన ఇల్లెందు జేకే-5 ఓపెన్‌కాస్ట్ నుంచి రెండో విడతగా మరో 56 మంది కార్మికులు, ఆపరేటర్లను బదిలీ చేసేందుకు యాజమాన్యం రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. జేకే-5 ఓపెన్‌కాస్ట్‌లో గత రెండు నెలలుగా బొగ్గు ఉత్పత్తులు నిలిచిపోయాయి. చిన్న బొగ్గు పెళ్లకూడా జేకే -5 ఓసీ నుంచి రాకపోవడంతో కార్మికులు, ఉద్యోగులకు ఎలాంటి పనులు లేకపోవడంతో సింగరేణి యాజమాన్యం పూసపల్లి ఓసీ ప్రారంభించేంత వరకు కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేయాలన్న యోచనలో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. గత ఏడాది కాలంగా నూతనంగా పూసపల్లి ఏరియాలో జేకే-5 ఓసీ విస్తరణ ప్రాజెక్టును ప్రారంభించి జేకే-5 ఓసీలో విధులు నిర్వహించే కార్మికులు, ఉద్యోగులను పూసపల్లి ఓసీలో సర్దుబాటు చేయాలన్న ప్రతిపాదనలు ఉన్నాయి. కానీ పూసపల్లి ఓసీ ప్రారంభానికి అనేక అడ్డంకులు క్లియరెన్సులు నేటికీ లభించకపోవడంతో సింగరేణి యాజమాన్యం ఓసీ పనుల ప్రారంభానికి సిద్ధపడటం లేదు. కాగా మరో వైపున బొగ్గు ఉత్పత్తులు నిలిచిపోయి రెండు నెలలుగా ఉత్పత్తి లేని బొగ్గుగనిగా మారిన జేకే-5 ఓసీ మైన్‌లో కార్మికుల, ఉద్యోగులను ఖాళీగా ఉంచకుండా ఇతర ఏరియాలకు బదిలీ చేయాలన్న నిర్ణయానికి యాజమాన్యం వచ్చినట్లు సమాచారం. జేకే-5 ఓసీలో 18 మంది ఆపరేటర్లు ఉండగా గతంలో 12 మందిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. మిగిలిన 20 మంది ఆపరేటర్లతో పాటు హెల్పర్లు, జనరల్ మజ్దూర్లుగా నిర్వహిస్తున్న 56 మంది కార్మికులను సైతం ఇతర ఏరియాలకు పంపేందుకు యాజమాన్యం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా నూతనంగా ఇల్లెందులో తలపెట్టిన జేకే-5 ఓపెన్‌కాస్ట్ భవితవ్యంపై అధికారులు స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోతున్నట్లు సమాచారం. పూసపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రారంభానికి సంబంధించి నిర్వాసితుల డి మాండ్లను పరిష్కరించాల్సి ఉండటం, భూసేకరణలో సింగరేణి లీజు భూములంటూ యాజమాన్యం, తాము దశాబ్దాలుగా సాగులో ఉన్నామంటూ కొందరు స్థానికులు తమకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలను వర్తింపజేయాలంటూ పట్టుబడుతుండటంతో పూసపల్లి ఓసీ పనులు ప్రారంభించలేకపోతున్నట్లు తెలిసింది. పూసపల్లి నూతన విస్తరణ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో క్లియరెన్స్‌లు లేకపోవడంతో సింగరేణి అధికారులు సైతం నిస్సహాయంగా మారుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయిన జేకే-5 ఓపెన్‌కాస్ట్ నుంచి కార్మికులను దశలవారీగా బదిలీ చేసేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# నిలిచి గెలిస్తేనే ఘనత..

» ప్రతీ సమస్యకూ పరిష్కారం...
» గతేడాది నుంచి భద్రాద్రి జిల్లాలో 381 మంది ఆత్మహత్యల మరణాలు నమోదు
» నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం



చుంచుపల్లి, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): జీవితంలో వెనక్కి తీసుకోలేనివి రెండే రెండు ... ఒకటి కాలం...మరొకటి ప్రాణం...మన తొందరపాటు జీవితాన్ని చిదిమేస్తుంది. మనపై ప్రేమను పెంచుకున్న కుటుంబ సభ్యులకు తీరని విషాదాన్ని మిగిలిస్తుంది. గెలవడం ధ్యేయం కావాలి కానీ...గెలుపే జీవితం కాదు... ఓడినంత మాత్రాన జీవితం వృథా అనుకుంటే భవిష్యత్తు శూన్యంలా కనిపిస్తుంది. ఒక్క క్షణం ఆలోచిస్తే జీవితం విలువ తెలుస్తుంది. ఏ సమస్యకూ ఆత్మహత్య పరిష్కారం కాదు. ఒక్క క్షణం పాజిటివ్‌గా ఆలోచిస్తే ఎన్నో సమస్యలకు పరిష్కారం కళ్ల ముందు కనిపిస్తుంది. ఆ ఒక్క క్షణం ఆలోచించే సహనం లోపించడమే అతి పెద్ద సమస్య. క్షణికావేశంలో తీవ్ర నిర్ణయాలు తీసుకుంటే జీవితం బుగ్గిపాలవుతుందని ఏడాది సెప్టెంబరు 10న ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం...

**కుటుంబం గురించి ఆలోచించాలి...**

తెలుగు రాష్ట్రాల్లో కుటుంబ వ్యవస్థ బలమైనది. అనుబంధాలు, ఆప్యాయతలు, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తారు. చిన్న చిన్న కుటుంబ సమస్యల్ని కొందరు భూతద్దంలో చూసి చులకన అయిపోతామన్న భావనతో అఘాయిత్యాలకు ఒడిగడుతుంటారు. కుటుంబంలో ఎవరు తప్పు చేసినా అందిర తప్పులా ఫీలయ్యేవారున్నారు. పాశ్చాత్య సంస్కృతి ప్రభా వం పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను దా రి తప్పిస్తోంది. ప్రేమ, పెళ్లి వంటి అంశాలేకాక మత్తు మందులకు బానిసలు కావడం వంటివి యువత జీవితాలను చిదిమేస్తున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతేడాది సెప్టెంబరు 2024 నుంచి ప్రస్తుతం వరకు 381 ఆత్మహత్యలు కేసులు నమోదయ్యాయి. వాటిలో పురుషులు-284, మహిళలు-97 మంది ఉన్నారు. వీరిలో ఉరివేసుకొని-121, పాయిజన్ సేవించి-227, నీటిలో మునిగి-7, తదితర విధాలుగా మరో 26 మంది తమ ప్రాణాలను ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు జిల్లా గణాంకాలు ఉన్నాయి.

**29ఏళ్ల లోపు వారే అధికం**

ఆత్మహత్యకు పాల్పడుతున్న వారిలో 15 నుంచి 29 ఏళ్ల లోపు వారే ఎక్కువ కావడం, మహిళలకంటే పురుషులే ఎక్కువ ఉండడం గమనించాల్సిన విషయం. ఆత్మహత్యలకు పాల్పడే వారిలో 70 శాతం మందిని ముందే గుర్తించవచ్చునంటున్నారు మానసిక నిపుణులు. ఆత్మవిశ్వాసం కోల్పోయిన వారు, సమాజంలో పరువుపోతుందన్న భయంతో, చదువులో వెనుకబడినవారు, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చలేకపోతున్నా మనుకునే వారు, బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకున్న వారు, ఆస్తి తగాదాల కారణంగా, వివాహేతర సంబంధాలున్న వారు, దంపతుల్లో నమ్మకం లేక అనుమానించుకునే వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే సంఘటనలు నమోదు అవుతున్నాయని అధికారులు వెల్లడిస్తున్నారు.

# అక్కడా ఉంటాం.. ఇక్కడా ఉంటాం

( 5వ పేజీ తరువాయి )

రాజకీయ ఒత్తిళ్లు, ఓటర్లజాబితా తనిఖీల విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం ఇందుకు కారణమవుతోంది. ఉమ్మడి జిల్లాలో ఈ పరిస్థితి ఎప్పటి నుంచో ఉంటుండగా.. జిల్లాల కేంద్రాలైన ఖమ్మం, కొత్తగూడెంలో నివాసం ఉంటున్న వారిలో ఎక్కువమంది సమీప మండలాలే వారే ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. ఇక నాయకులైతే కార్పొరేషన్, మునిసిపల్ పట్టణాల్లో నివాసాలు, ఓట్లు కలిగి ఉండి.. ఆయా ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఒక వేళ ఓటమి పాలైతే.. తమ గ్రామాలకు వెళ్లి పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతుంటారు. లేదంటే తమ మద్దతుదారులను బలపరిచి వారికి అనుకూలంగా ఓటేయడం లాంటివి చేస్తుంటారు. ఈ పరిస్థితుల కారణంగా ఉమ్మడి జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాల్లో తప్పులు తడకగా మారాయి.

**ఇళ్లు లేకపోయినా అవే ఇంటి నెంబర్లు..**

ఐదేళ్ల నుంచి ఇళ్లు లేకపోయినా అవే ఇంటి నెంబర్లను వినియోగిస్తున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో శ్రీనివాసనగర్‌లోని ఒకే ఇంటి నెంబరు 4-2-151/60పై 700 ఓట్లున్నాయి. అదేమంటే కార్పొరేషన్ పరిధిలో కాల్వకట్టలు. ఇతర ప్రాంతాల్లో ఇంటినెంబరు కేటాయించక పోవడంతో ఒకే ఇంటిపై ఓట్లు కల్పించినట్టు అధికారులు చెబుతున్నా.. పలు రాజకీయపార్టీలు మాత్రం ఈ ఓటర్లపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఒకరికొకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారు.

ఖమ్మం సమీపంలోని వెంకటగిరి సమీప గ్రామాల్లో కూడా ఓట్లున్నాయని రాజకీయపార్టీల ప్రతినిధులు ఫిర్యాదు చేస్తున్నారు. ఖమ్మంలో శ్రీనివాసనగర్‌లో ఒక్కొక్కరికి రెండేసి చొప్పున ఓట్లు ఉన్నాయి. మధిర మండలం జాలిమూడి, వంగవీడు గ్రామాల్లో ఓటరు జాబితాలో తప్పులు వెలుగు చూశాయి జాలిమూడి గ్రామంలో మడుపల్లి పృథ్విరాజ్ అనే వ్యక్తికి 2వ వార్డులో, అదే వ్యక్తికి 5వ వార్డులో ఓటు వుంది. అలాగే అయిలూరి ఉపేందర్ రెడ్డికి 1వ వార్డులో రెండు సార్లు ఓటుహక్కు నమోదైంది. ఇదే గ్రామంలో 1వ వార్డుకు చెందిన జీడిమెట్ల తిరపయ్య, జీడిమెట్ల సీతమ్మ, 4వ వార్డులో కారుమంచి సుధాకర్, కారుమంచి సామేలు, కారుమంచి జాన్‌మార్కు, కారుమంచి వెంకటరత్నం, 5 వ వార్డులో ఐలూరి వెంకటరెడ్డి చనిపోయి సంవత్సరాలు గడుస్తున్నాఓట్లు తొలగించలేదు. ఈ గ్రామంలో అయిలూరి వర లక్ష్మి, అనే మహిళను పెళ్లి చేసుకుని తిరువూరు వెళ్లిపోయింది. పెళ్లయి ఐదేళ్లు కావ స్తున్నా ఇక్కడ ఓటు అలానే ఉంది. ఐలూరి పద్మ, అనంతోజీ దివ్య, అయిలూరి అర్చన అనే మహిళలకు పెళ్లయి అత్తగారింటికి వెళ్లినా ఓట్లు తొలగించలేదు. వంగవీడు గ్రామంలో గట్టికొండ లక్ష్మి, గట్టికొండ అరవింద్, లేజర్ అనే వారికి ఆంధ్రాలో మాచినేని పాలెం గ్రామం లోఓట్లు వున్నాయి. ఇక్కడ కూడా వున్నాయి. అయిలూరి రామమోహన్ రెడ్డి అనే వ్యక్తికి ఆంధ్రాలో తిరువూరు మండలం కొత్తూరు గ్రామంలో ఓట్లు వున్నాయి.. వంగవీడులోనూ ఓటు హక్కు ఉంది. ఇదే గ్రామంలో సంగే పెద్దలక్ష్మయ్య, గుడిదే కృష్ణ కుమారి, వొబుల వెంకటరెడ్డి చనిపోయినా వారి ఓట్లు తొలగించలేదు. ఇలా చాలా అభ్యంతరాలున్నా.. కొన్నిటిపై ఫిర్యాదులందుతుండగా.. మిగిలిన వాటిపై పట్టింపు లేదు. పెనుబల్లి వీఎం బంజర్ గ్రామపంచాయతీలో ఇంటి నెంబర్ల వారీగా కాకుండా వేరు వేరు వార్డుల్లో గా నమోదు చేశారని, కుప్పెనకుంట్ల గ్రామపంచాయతీలో పదేళ్ల క్రితం వివాహమై ఆంధ్రకు వెళ్లిపోయిన యువతి పేరు కూడా ఓటరుగా నమోదు చేశారని ఆరోపిస్తున్నారు.

**తెలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న భద్రాచలంలో..**

భద్రాచలం మేజర్ పంచాయతీకి సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న కారణంగా ఇరురాష్ట్రాల్లోనూ ఓటు కలిగి ఉన్నాయన్న ఆరోపణలు రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు వెలువడ్డాయి. అలా భద్రాచలం పరిధిలోని 19వ వార్డులో సుమారు 200 నుంచి 300మంది ఓటర్లున్నారని ఆరోపించగా.. ఇటీవల 54మంది ఓటర్లను గుర్తించి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. కాగా దానికి ఎంపీడీవో స్పందిస్తూ ఓట్లను తొలగించే అధికారం తమకు లేదంటూ, ఆ అధికారం ఎమ్మార్వోకు మాత్రమే ఉందని.. రాతపూర్వక లేఖను పార్టీ వారికి అందించారు. ఇటీవల కొత్తగా చేరిన ఓటర్ల వార్డులు వేర్వేరుగా ఉన్నా.. అందరికీ ఒకే వార్డులో గుంపగుత్తగా చోటిచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దశాబ్ద కాలంగా భద్రాచలం పంచాయతీ పరిధిలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి పేర్లను సైతం ఓటర్ల జాబితాలో కొనసాగిస్తున్నట్టు విమర్శలున్నాయి. అనధికారిక అంచనా మేరకు గత దశాబ్దకాలంలో 3వేల మంది వరకు మృతి చెంది ఉంటారన్న అంచనాలు ఉండగా.. అధికార వర్గాలు మాత్రం మృతి చెందిన ఓటర్ల తొలగింపు వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేస్తేనే తొలగించేందుకు వీలుంటుందని పేర్కొంటున్నారు. దుమ్ముగూడెం మండలంలో దుమ్ముగూడెం, రేగుబల్లిలో ఒక వార్డులో కుటుంబ సభ్యులను సగం ఒక వార్డులో , మిగలిన వారిని మరో వార్డులోకి మార్చినట్లు విమర్శలున్నాయి. మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ పరిధిలో.. ఎస్‌కే ఆశియా, భర్త జావిద్ సమితి సింగారంలో ఉంటున్నారు. గతంలో పీవీ కాలనీలోని బాంబే కాలనీలో ఉండే వారు. సమితి సింగారం మారిన తర్వాత దరఖాస్తు చేసుకుంటే కుటుంబ సభ్యులందరివీ మార్చారు. కానీ ఆశియా ఓటు మాత్రం నేటికీ పీవీ కాలనీ బాంబే కాలనీ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉంది. ఈమెది అడ్రస్ మారలేదు.. సమితి సింగారంలోని ఏడో వార్డులో ఈమె పేరు నమోదు కావాల్సి ఉంది. అదే మండల పరిధిలోని మణికంఠ నగర్ లో ఉండే కొత్తపల్లి సీతారాములు కుటుంబసభ్యుల ఓట్లు రాజీవ్ గాంధీ నగర్‌లో పీఎస్ పరిధిలో ఉండాలి కానీ జడ్పీ హైస్కూల్‌లో ఓటరుగా నమోదైంది. పలు సార్లు దరఖాస్తు చేసుకున్నా మారలేదు.. సీతారాములు ఇంటో మూడు ఓట్లు కూడా ఇదే పరిస్థితి. ఈ తీరున ఓటర్ల జాబితాలో కొన్నిచోట్ల తప్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆధార్‌కార్డు ఆధారంగా ఒక ఓటరుకు ఒకచోట మాత్రమే ఓటు ఉండేలా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# వీడని పట్టు..

» రెండోరోజూ విధులకు దూరం » ఆన్‌లైన్‌లో నిలిచిన టిమ్ సర్వీసు రిజర్వేషన్లు
» నిలిచిన ఏడు టిమ్స్ సర్వీసులు » 14సర్వీసులు పంపామంటున్న డీఎం
» భద్రాద్రి డిపోలో కొనసాగుతున్న టిమ్స్ డ్రైవర్ల నిరసన


నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

భద్రాచలం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తమ డిమాండ్‌ల సాధన కోసం నిరసన తెలుపుతున్న టిమ్స్ డ్రైవర్లు పట్టు వీడమంటూ స్పష్టం చేస్తున్నారు. సోమవారం రాత్రి హఠాత్తుగా టిమ్స్ డ్రైవర్లు పది సర్వీసులకు వెళ్లమంటూ స్పష్టం చేయడం సంచలనం సృష్టించింది. దీంతో రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులను మూడు బస్సులలో గ మ్యస్థానాలకు చేర్చారు. అయితే ఈ సమయంలో ఔట్ సోర్సింగ్ డ్రైవర్లను హైదరాబాద్ సర్వీసులకు పంపడం విమర్శలకు తావిచ్చింది. తాజాగా మంగళవారం నాడు సైతం 21 టిమ్స్ సర్వీసులకు ఉదయం పూట వెళ్లాల్సిన డ్రైవర్లు రెండోరోజూ తమ నిరసన కొనసాగించటంతో ఆర్టీసీ డీఎం తిరుపతి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. అయితే అధిక ఆదాయం వచ్చే లహరి, ఇంద్ర బస్సులు 7 సర్వీసులు డిపోలోనే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు రెండో రోజు సైతం అవస్థలు పడ్డారు. ఇదిలా ఉండగా భద్రాచలం డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే టిమ్స్‌సర్వీసులకు ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేసుకునే అవకాశాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రత్యామ్నాయంగా భ ద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట బస్టాండ్‌లలో గ్రౌండ్ బుకింగ్ విధానం ద్వారా ప్రయాణికులకు టిక్కెట్లు జారీ చేశారు.

**పోస్టుకు రాజీనామా చేసిన ఎస్‌డీఐ**

భద్రాచలం ఆర్టీసీ డిపోలో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్ స్ట్రక్టర్ (ఎస్‌డీఐ)గా విధులు నిర్వహిస్తున్న పోకల సురేష్ తన పోస్టుకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు భద్రాచలం ఆర్టీసీ డీఎంకు తన రాజీనామా లేఖను అందజేసినట్లు తెలిసింది. స్వచ్ఛందంగా తాను రాజీనామా చేస్తున్నందున ఆమోదించాలని డీఎంను, ఉన్నతాధికారులను కోరారు.

భద్రాచలం డిపోలో టిమ్స్ డ్రైవర్లు చేపట్టిన నిరసన రెండోరోజూ కొనసాగింది. టిమ్స్ డ్రైవర్ వెళ్లే సర్వీసులో అదనపు డ్రైవర్ లేదా కండక్టర్ ను ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అలాగే భద్రాచలం నుంచి హైదరాబాద్‌కు గతంలో ఇచ్చిన విధంగా మూడు మస్టర్లు ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఇదే క్రమంలో బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న సిబ్బంది భోజనశాల వద్దే వారు కూర్చున్నారు. ఇదే క్రమంలో అల్పాహారం, భోజనాన్ని సైతం ఇక్కడే నిర్వహించారు. కాగా డీఎం సంక్షేమ కమిటీ సభ్యుల ద్వారా వారిని చర్చలకు ఆహ్వానించినట్లు తెలుస్తుండగా వారు డిమాండ్‌ల ఆమోదం తరువాతే విధులు నిర్వహిస్తామని స్పష్టం చేసినట్లు ప్రచారం సాగుతోంది. అయితే నిరసన చేపట్టిన డ్రైవర్లతో సంబంధిత అధికారి మస్టర్ల విషయం తన పరిధిలోది కాదని ఉన్నతాధికారుల దగ్గరకు తీసుకువెళతానని, అక్కడ పరిష్కారం చేసుకుందామని సూచించినా వారు స్పందించలేదని ఆయన విలేకరులతో పేర్కొంటున్నారు. కాగా భద్రాచలం ఎస్‌డీఐ ఇప్పటికే రాజీనామా చేయడంతో దానిని ఆమోదించాలని డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఈ సమస్యకు బుధవారం పరిష్కారం లభించకపోతే అనంతరం రీజియన్ పరిధిలోని అన్ని డిపోలలో సంఘీభావంగా నిరసనలు తెలపాలని స్థానిక డిపో ఉద్యోగులు అభ్యర్థిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా 10 టిమ్స్ సర్వీస్‌లు ఉండగా, మూడు సర్వీస్‌లు వెళ్లాయి.

# అభివృద్ధిలో ముందుకు..


ఇనిద్రమ్మ చెరువు పరిశీలనకు ట్రాక్టర్‌పై వెళ్తున్న భట్టి

( 5వ పేజీ తరువాయి )

ప్రణాళికా బద్ధంగా పూర్తిచేసుకునే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా మధిరని తీర్చిదిద్దే ప్రజల తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతానన్నారు. ఎన్నికల హామీలను మరిచిపోకుండా ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపడేలా చిత్తశుద్ధితో కృషిచేస్తామని, దీనిలో భాగంగా వివిధ రకాల అభివృద్ధి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, శరవేగంగా పూర్తిచేస్తామన్నారు. అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి రెవెన్యూ, అటవీ, పర్యాటక పంచాయతీరాజ్, విద్యా, వైద్యశాఖాధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మామునూరు రెవెన్యూలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ఇనిద్రమ్మ చెరువు పర్యాటక అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. భట్టి పర్యటన నేపథ్యంలో గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు, విద్యుత్ ఎస్ఈ శ్రీనివాసాచారి, డీఎఫ్‌వో సిద్ధార్థవిక్రంసింగ్, పీఆర్ ఈఈ వెంకటరెడ్డి, తహసీల్దార్ మన్నే ఉషాశారద, ఎంపీడీవో బి.సురేందర్, వివిధశాఖల అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, చావా రామకృష్ణ, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, యరమల పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం దిశగా..

( 5వ పేజీ తరువాయి )

తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన లబ్ధిదారులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశారు. పాఠశాల పిల్లలకు ట్రస్ట్ ద్వారా బూట్లు అందజేశారు. అదేవిధంగా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అలాగే అర్హులైన ప్రతీ పేదకుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు.

**అభివృద్ధి పనులు ప్రారంభం**

నాయకన్‌గూడెం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి పనులు ప్రారంభించారు. రూ.1.33 కోట్లతో నర్సింహలగూడెం-కిష్టాపురం బీటీరోడ్డు నిర్మాణపనులు, కిష్టాపురం-పోచారం వరకు రూ.1.61 కోట్లుతో బీటీ రోడ్డు నిర్మాణపనులు, కిష్టాపురం-ముత్యాలగూడెం వరకు రూ.2.40కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేట-మల్లాయిగూడెం రూ.88లక్షలతో బీటీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. కిష్టాపురంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, బీసీ సంక్షేమ జిల్లా అధికారి జ్యోతి, మైనారిటీ అభివృద్ధి జిల్లా అధికారి భూక్య శ్రీనివాస్, ఆర్డీవో నర్సింహారావు, స్పెషల్‌ఆఫీసర్ రమేష్, ఆర్‌అండ్‌బీ ఈఈ పవార్, కూసుమంచి తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రామచంద్రరావు, ఏవో వాణి, తదితరులు పాల్గొన్నారు..


విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న మంత్రి పొంగులేటి

## ఖమ్మం మార్కెట్‌కు కొత్త పత్తి


రైతుల నజీర్ మార్కెట్‌కు అమ్మకానికి తెచ్చిన కొత్త పత్తి బస్తాలు

ఖమ్మం మార్కెట్ , సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది వానాకాలం సీజన్‌కు సంబంధించి కొత్త పత్తి మంగళవారం ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు అమ్మకానికి వచ్చింది. ఈ సీజన్‌లో మార్కెట్‌కు వచ్చిన పత్తి పంట ఇదే తొలిపంట కాగా.. బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన రైతు నజీర్ తన వ్యవసాయ క్షేత్రంలో పండించిన సుమారు 6బస్తాల పత్తిని అమ్మేందుకు మార్కెట్‌కు తీసుకొచ్చాడు. దీంతో పత్తి వ్యాపారులు క్వింటా రూ.6,611ధరకు కొనుగోలు చేశారు. ఇదిలా ఉండగా పాత పత్తి క్వింటాలు రూ.7,500 పలికింది. పత్తి కొనుగోళ్లను మార్కెట్ చైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, సెక్రెటరీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కాటన్ యార్డు ఇన్‌చార్జ్ రెంటాల ప్రసాద్, తదితరులు సమీక్షించారు.

## నేడు, రేపు పామాయిల్ పరిశ్రమకు సెలవులు

అశ్వారావుపేట రూరల్/దమ్మపేట సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట, అప్పారావుపేటలో గల పామాయిల్ పరిశ్రమలకు అధికంగా గెలలు వస్తున్న నేపథ్యంలో బుధ, గురువారం సెలవులు ప్రకటించడం జరిగిందని ఆయా పరిశ్రమల మేనేజర్లు నాగబాబు, కళ్యాణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా అధికవర్షాల కారణంగా రెండు పరిశ్రమలకు నిరంతరంగా గెలలు అధికంగా వస్తున్న తరుణంలో 10,11వ తేదీల్లో గెలల దిగుమతి ఉండదని తెలిపారు. రైతు సోదరులు సహకరించి రెండు రోజుల పాటు గెలలు తీసుకురావద్దని, తిరిగి శుక్రవారం ఫ్యాక్టరీలకు గెలలు తీసుకురావాలని మేనేజర్లు కోరారు.

## 'ఆశ్రమ' ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

» మంత్రి అడ్లూరికి, ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి పీఆర్టీయూ నాయకుల వినతి


మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న పండిత్, పీఈటీల ఉన్నతీకరణం, పదోన్నతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులతో కలిసి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వినతిపత్రం అందచేసినట్లు భద్రాద్రి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూనం నర్సయ్య, చింతపల్లి ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రికి వినతిపత్రం అందచేసిన వారిలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్, ఐటీడీఏ ఉపాధ్యాయులు హరికృష్ణ, బాలకృష్ణ, యాదయ్య తదితరులున్నారు.

### ముగ్గురిని బలి తీసుకున్న

# వాటర్ ట్యాంక్


ప్రాణాలు తీసిన వాటర్ ట్యాంక్ ఇదే

చర్ల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వారికి రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబాలు. రోజువారీ కూలీ పనులకు వెళుతూ కుటుంబాలను పోషించుకునే ఆ ముగ్గురు కూలీలను మిషన్ భగీరథ వాటర్‌ట్యాంకు బలితీసుకుంది. వాటర్ ట్యాంకు(సంప్) లో ఉన్న నీటిని తోడేందుకు గాను మోటార్‌ని ఆన్ చేసేందుకు దిగిన ఓ వ్యక్తి అందులోనే అవస్థతకు గురికాగా, అతడిని కాపాడేందకు ఇద్దరు వ్యక్తులు దిగారు. వారిద్దరి కాపాడేందకు వెళ్లిన ఓ స్థానికుడు దిగగా.. వారిలోముగ్గురు ఊపిరాడక మృతి చెందగా.. ఒకరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఉంజుపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం జరిగింది. మృతిచెందిన వారిలో నీలం తులసీరాం (37), కాకా మహేష్ (36), టి.ఇస్సాక్ (50) ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివీ.. ఉంజుపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద 90వేల లీటర్ల వాటర్ ట్యాంకును నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ట్యాంకు స్లాబ్ వేసే పనులు జరుగుతుండగా.. మంగళవారం ట్యాంకు లోపల ఉన్న నీటిని తొలగించేందుకు ట్యాంకు లోపల ఉన్న డీజిల్ మోటార్‌ను ఆన్ చేసేందుకు నీలం తులసీరాం అనే కార్మికుడు దిగాడు. అతడు ఊపిరి ఆడక కేకలు వేస్తూ పడిపోయాడు. దానిని గమనించిన అక్కడే ఉన్న ఇతర కార్మికులు టి.ఇస్సాక్, అనస అప్పల రాజు ఇద్దరు కార్మికులు కూడా లోపలికి దిగారు. వాళ్లు కూడా ఊపిరి ఆడక అపస్మారక స్థితికి చేరుకున్నారు. దీంతో పైన పనులు చేస్తున్న వారు కేకలు వేయడంతో అదే మార్గంలో పత్తి తోటకు వెళ్తున్న కాకా మహేష్ అనే స్థానిక వ్యక్తి వాళ్లను కాపాడేందుకు లోపలికి దిగాడు. ఈ క్రమంలో మహేష్ కూడా ఊపిరి ఆడక పడిపోయాడు. దీంతో అక్కడి వారు చర్ల పోలీసులకు సమాచారం అందించారు. సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి అక్కడికి చేరుకుని నలుగురినీ బయటకు తీయగా తులసీరాం, మహేష్ అప్పటికే చనిపోగా.. అపస్మారక స్థితిలో ఉన్న ఇస్సాక్, అప్పల రాజుకు ప్రథమ చికిత్స, సీపీఆర్ చేసి చర్ల వైద్యశాలకు తరలించారు. చర్ల వైద్యసిబ్బంది ఇద్దరికీ వైద్యం అందించి భద్రాచలం వైద్యశాలకు తరలించారు. ఈ క్రమంలో ఇస్సాక్ మార్గమధ్యలో మృతి చెందాడు. అప్పలరాజు ప్రస్తుతం ఏరియా వైద్యశాల్లో వైద్యం పొందుతుండగా.. పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మృతుల్లో నీలం తులసీరాంది చర్ల మండలం లింగాపురం గ్రామం కాగా అతడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కాగా మహేష్ ది చర్ల మండలం ఉంజుపల్లి గ్రామం కాగా భార్య, ముగ్గురు పిల్లలున్నారు. టి.ఇస్సాక్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని తణుకుగా తెలుస్తోంది. అతడికి భార్య, పిల్లలున్నారు. అలాగే వైద్యం పొందుతున్న అప్పల రాజుది కూడా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడగా తెలుస్తోంది. భగీరథ ట్యాంకు నిర్మాణ పనుల్లో భాగంగా ముగ్గురు వ్యక్తులు మరణించడంతో చర్ల మండలంలో విషాదం నెలకొంది. అలాగే ట్యాంకు నిర్మాణ పనుల వద్ద పర్యవేక్షణ లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, మండల వాసులు చర్లలో ఆందోళన చేశారు.

# 'ప్లాస్టిక్'పై పదేళ్లుగా పోరు

**యూట్యూబ్ ద్వారా విస్తృత ప్రచారం**
**సొంత ఖర్చులతో**
**ప్రభుత్వ ఉద్యోగి ఉద్యమం**
**ప్రజల్లో ప్లాస్టిక్ శివగా గుర్తింపు**

జూలూరుపాడు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రోజురోజుకు పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ఎంతో హాని కలుగుతోందని.. వాతావరణ నిపుణులు ఎంత మొత్తుకుంటున్నా.. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా నియంత్రణ మాత్రం సాధ్యం కావడం లేదు. దీనిపై ఎన్నో స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మార్పు అనేది కష్టతరంగా మారింది. కనీసం ఎంతోకొంత ప్రజల్లో చైతన్యం తేగలిగితే పర్యావరణానికి మేలు చేసేవారమవుతామన్న సంకల్పంతో నడుంబిగించారు 'ప్లాస్టిక్ శివ'. జూలూరుపాడు మండలంలోని పాపకొల్లు ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తిప్పర్తి శివ 2014లో వైరా మండలంలోని పినపాక పాఠశాలలో పని చేస్తున్న సమయంలో పశువులు ప్లాస్టిక్ కవర్లను తినడాన్ని చూసి తన వంతు బాధ్యతగా ఏదో ఒకటి చేయాలని భావించాడు. తన ఆలోచనలను ఇద్దరు మిత్రులతో పంచుకున్నాడు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను కుట్టే మిషన్ల కోసం వెతికారు. హైదరాబాద్‌లో ఆ మిషన్లు లభిస్తాయని తెలుసుకుని వాటిని కొనుగోలుచేసి గుడ్డ సంచులను ప్రజలకు పంపిణీ చేయాలని సంకల్పించాడు. ఆ మిషన్లు దొరక్కపోవడంతో ఒక చిన్నమిషన్‌ను కొనుగోలుచేసి గుడ్డసంచుల తయారీకి శ్రీకారం చుట్టాడు. దీంతో క్రమంగా 'ప్లాస్టిక్ శివ'గా గుర్తింపు పొందాడు.



ఆరోగ్య జీవన యాత్ర సభ్యులతో కలిసి ప్లాస్టిక్ నివారణపై మహాయజ్ఞం కరపత్రాలను పంపిణీ చేస్తున్న శివ (ఫైల్)

**అవగాహన కల్పిస్తూ..**

పదేళ్లుగా కనిపించిన ప్రతి ఒక్కరికీ ప్లాస్టిక్ వినియోగం వద్దంటూ అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగుతున్నాడు. ఈ ఏడాది జూలై 3న ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవం రోజున తన యజ్ఞం గురించి భార్య నాగజ్యోతి, ఇద్దరు కుమార్తెలకు తెలియచేసి మద్దతు కోరాడు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ.. తాను ధరించే దుస్తులు, ఫ్లకార్డుల రూపంలో ప్రదర్శిస్తూ జూలూరుపాడు, సుజాతనగర్, చంద్రుగొండ, కొత్తగూడెం, ఖమ్మం తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత యజ్ఞానికి సంబంధించి లక్ష కరపత్రాలను ముద్రించి పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇప్పటి వరకు 20వేల వరకు పంపిణీ చేశారు. తన ప్రచారాన్ని విస్తృత పరిచేందుకు యూట్యూబ్‌ను వినియోగించుకుని సదరు ఉద్యోగి శివ ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారు. ఎక్కువ మందికి తన ప్రచారాన్ని చేరువ చేయాలని సంకల్పించి యూట్యూబ్ ద్వారా ప్రచారాన్ని మొదలుపెట్టారు. సామాజిక మాధ్యమం ద్వారా ప్రజల్లో తన లక్ష్యం త్వరితగతిన అందుతుందనేది ఆయన ఉద్దేశ్యం. ఈ ప్రచార పర్వంలో సామగ్రి మొత్తం శివ సొంత ఖర్చులతోనే రూపొందించుకోవడం విశేషం. శుభ కార్యాలయాలకు వెళ్లినప్పుడు తన వెంట క్లాత్ బ్యాగులో స్టీల్‌ప్లేట్, గ్లాస్ తీసుకెళుతూ వాటిలోనే భోజనం చేస్తూ ఆచరణలో పదిమందికి ఆదర్శంగా మారారు.



జూలూరుపాడులో ప్లాస్టిక్ నివారణపై ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి తిప్పర్తి శివ (ఫైల్)

# సూర్యచంద్రులు ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీలకు మరణం లేదు

**అంతం చేస్తామని**
**పగటి కలలు కంటున్న బీజేపీ**
**సురవరం సంతాప సభలో**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సూర్యచంద్రులు ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీలకు మరణం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలను అంతం చేస్తామంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పగటి కలలు కంటుందని ఆరోపించారు. సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి, దివంగత నేత సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్‌పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రజా ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన సురవరం తుదిశ్వాస వరకు నమ్మిన సిద్ధాంతాల కోసం పని చేసిన వ్యక్తిగా కీర్తించారు. వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు హక్కులు సాధించిపెట్టేందుకు అనునిత్యం ఉద్యమించిన వ్యక్తి సురవరం అని కొనియాడారు. ఈసందర్భంగా ప్రజానాయకులకు, కమ్యూనిస్టు పార్టీలకు మరణం లేదని తెలిపారు. ఇటీవల మృతి చెందిన ప్రజాగాయకుడు గద్దర్, మావోయిస్టు పార్టీ కార్యదర్శి కంబాల కేశవరావు అనేక మంది విప్లవకారులు ప్రజాహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారిత్యాగాలు వృథా కానివ్వమని తెలిపారు. ఈ సందర్భంగా వైరా, పినపాక ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే వ్యక్తులను ప్రజలు ఎప్పుడూ గుర్తించుకుంటారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ పేదప్రజలకు కమ్యూనిస్టు పార్టీలే అండగా నిలుస్తాయని అణగారిన వర్గాల వారి హక్కుల కోసం పోరాడే శక్తి కమ్యూనిస్టు పార్టీలకే ఉందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు భాగం హేమంతరావు, అన్నవరపు సత్యనారాయణ, అవునూరి మధు, ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మండె వీరహనుమంతరావు, మల్లెల రామనాథం, కంచర్ల చంద్రశేఖర్‌రావు, నాగ సీతారాములు, ఆళ్ల మురళీ, ముద్దాభిక్షంతోపాటు కమ్యూనిస్టు పార్టీల అనుబంధ విద్యార్థి యువజన, మహిళ కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

# ఆరోగ్యం, చదువుకు ప్రాధాన్యమివ్వాలి

**భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్**
**రోళ్లపాడు పాఠశాల ఆకస్మిక తనిఖీ**

టేకులపల్లి, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని రోళ్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల భవనం, ఆవరణ, తరగతి గదులు, పరిశుభ్రత స్థితిని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న విద్యా సౌకర్యాలు, పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, వసతులు తదితర అంశాలను తెలుసుకొన్నారు. విద్యార్థుల పఠనం, రచన నైపుణ్యాలను అంచనా వేసే క్రమంలో ఒకటి, రెండవ తరగతి విద్యార్థులచే బోర్డుపై వారిపేర్లను రాయమని సూచించి పరీక్షించి సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రతి రోజూ మెను అమలవుతున్న తీరును అడిగి తెలుసుకొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థి ఆరోగ్యం, చదువు, అభివృద్ధి అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తగిన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోరాదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల హాజరు, బోధన విధానాలను పరిశీలించిన కలెక్టర్ అధికారులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శి రాజు, సంబంధిత శాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



రోళ్లపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పఠన, రచన నైపుణ్యాలను పరిశీలిసున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

# యూరియా కోసం రైతుల కష్టాలు

**నారాయణపురం సొసైటీ వద్ద పడిగాపులు**
**సొమ్మసిల్లిన గిరిజన రైతు**

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బస్తా యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్నారు. తెల్లవారుజామునే సొసైటీల వద్దకు చేరుకుని గంటల తరబడి పడిగాపులు పడితేగానీ బస్తా ఎరువు దొరకని పరిస్థితి. ఈ క్రమంలో గంటల తరబడి లైన్లో నిలిచి సొమ్మసిల్లి పడిపోయిన ఘటన భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం నారాయణపురంలో మంగళవారం జరిగింది. నారాయణపురం సొసైటీ ద్వారా రైతులకు ఎరువులను అందిస్తుండగా.. తెల్లవారుజామున 5గంటల నుంచే రైతులు అక్కడికి చేరుకుంటున్నారు. మంగళవారం ఈ మండలంలోని గుమ్మడివల్లి, జెట్టివారిగూడెం, బచ్చువారిగూడెంతో సమీప గ్రామాల నుంచి దాదాపు 200మంది రైతులు బారులు తీరారు. ఇదే సమయంలో జెట్టివారిగూడెం గ్రామానికి చెందిన యువరైతు సత్యనారాయణ పరగడుపునే అక్కడికి వచ్చి గంటల తరబడి లైన్‌లో ఉండటంతో 8గంటల సమయంలో సొమ్మసిల్లి పడిపోయాడు. తోటి రైతులు లేపి కార్యాలయం లోపల కూర్చోబెట్టారు. సమాచారం అందుకున్న ప్రజాప్రతినిధులు వెంటనే స్థానిక ఆర్ఎంపీని పిలిపించి ప్రథమ చికిత్స అందించగా.. అక్కడే యూరియా కోసం లైన్లో ఉన్న సత్యనారాయణ సోదరుడు ఆయన్ను ఇంటికి తీసుకెళ్లాడు.



నారాయణపురం సొసైటీ వద్ద సొమ్మసిల్లి పడిన రైతు సత్యనారాయణకు సపర్యలు చేస్తున్న తోటి రైతులు

# రెండు విప్లవ పార్టీల విలీనం

**కార్యదర్శిగా అశోక్ ఎన్నిక**

ఇల్లెందు, సెప్టెంబరు 9, (ఆంధ్రజ్యోతి) : సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, న్యూడెమోక్రసీ రెవల్యూషనరీ (ఎన్‌డీఆర్) పార్టీలు విలీనమయ్యా యి. గత వారం రోజులుగా రెండు విప్లవ సంస్థల మధ్య జరిగిన చర్చలు ఫలించడంతో రెండు పార్టీలు కలిసి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా పనిచేయాలని నిర్ణయించినట్లు న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అశోక్, రెవెల్యూషనరీ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి మేక రాంరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో రెండు పార్టీల రాష్ట్రస్థాయి నాయకుల మధ్య పలుదఫాలుగా జరిగిన చర్చల్లో సీపీఐ ఎంఎల్ వ్యవస్థాపకుడు చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాట పంథా విషయంలో రెండు పార్టీల అవగాహన, ఆలోచనలు ఒకే విధంగా ఉండటం, కార్యక్రమాల పంథా, నిబంధనావలిపై రెండు సంస్థలు ఏకాభిప్రాయంతో ఆమోదించడం, ప్రతిఘటనా పోరాట పంథాను కొనసాగించాలని, హిందుత్వ పార్లమెంటరీ ఫాసిజాన్ని వ్యతిరేకించడంలో రెండు పార్టీలు ఒకే అవగాహనతో పనిచేస్తుండటంతో రెండు విప్లవ సంస్థలు ఇకపై ఒక పార్టీగా కొనసాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో విలీనమైన న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా అశోక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఇక సికింద్రాబాద్ వరకు మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు కొత్తగూడెం రైల్వేస్టేషన్ (భద్రాచలం రోడ్) మీదుగా సికింద్రాబాద్ వరకు నడవనున్నట్లు కొత్తగూడెం చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జేమ్స్‌పాల్ మంగళవారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. మణుగూరు రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరి (ట్రైన్‌నెంబర్ 12746) కొత్తగూడెం మీదుగా చర్లపల్లి వరకే నడిపించారు. గత ఆరు నెలలుగా రైల్వే ప్రయాణికులకు జరిగిన అంతరాయం ముగిసింది. బుధవారం నుంచి సికింద్రాబాద్ వరకు వెళ్తుందని అధికారికంగా ఆన్‌లైన్‌లో చూపిస్తున్నట్లు తెలిపారు. ఈ రైలు తిరిగి సికింద్రాబాద్ నుంచి (ట్రైన్ నెంబర్ 12745) ప్రారంభమై వయా కొత్తగూడెం మీదుగా మణుగూరుకు చేరుకుంటుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈ రైలు రాకపోకలు చర్లపల్లికే పరిమితమైన విషయం తెలిసిందే.

## అనుమతుల్లేని ఆస్పత్రి సీజ్

భద్రాచలం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం పట్టణంలో ఎటువంటి అనుమతుల్లేని జీవధార ఎలక్ట్రో హెర్బల్ ఆస్పత్రిని వైద్యారోగ్యశాఖ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. కూనవరం రోడ్‌లో ఉన్న ఈ ఆస్పత్రిలో ఇటలీ వైద్య విధానంతో వైద్యం చేస్తున్న విషయాన్ని కొందరు స్థానికులు ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్లారు. పీఓ ఆదేశాల మేరకు అదనపు డీఎంహెచ్‌వో సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో చైతన్య, ఆయుష్ నోడల్ అధికారి వెంకటేశ్వరావులు ఆస్పత్రిలో పరిశీలించిన అనంతరం అనుమతులు లేని కారణంగా సీజ్ చేశారు.



ఆస్పత్రిని సీజ్ చేస్తున్న అధికారులు

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చంద్రుగొండ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను చంద్రుగొండ రేంజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రేంజ్ అధికారి ఎల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం మద్దుకూరు తూర్పు బీట్ పరిధిలోని వాగుల నుంచి సోమవారం అర్ధరాత్రి రెండు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తుండగా సిబ్బందితో కలిసి ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని చంద్రుగొండ రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**బంగారు దిద్దులు, రూ.30 వేలు నగదు అపహరణ**

కామేపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తాళంవేసి ఉన్న ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు అర తులం బంగారం, రూ.30వేలు నగదును చోరీ ఘటన కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో మూడు రోజులు కిందట జరిగింది. బాధితుడు బండి బ్రహ్మం తెలిపిన వివరాల మేరకు ఆగస్టు 31న చిట్టీ డబ్బులు రూ.42వేలు ఓవ్యక్తి ఇవ్వడంతో ఆ డబ్బు లను ఇంట్లో ఉన్న బీరువాలో పెట్టాడు. ఆ తరువాత సెప్టెంబరు 5న మరో వ్యక్తికి ఆ నగదులోంచి రూ.12వేలు ఇచ్చాడు. అనంతరం సెప్టెంబర్ 7న బీరువాను తెరిచి చూడగా రూ.30వేలు, అర తులం బంగారు దిద్దులు లేకపోవడంతో అదేరోజు సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

## అడవిపంది మాంసం స్వాధీనం

మధిర రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మధిర మండలం తొర్లపాడు గ్రామ సమీపంలో ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో మంగళవారం అడవి పంది మాంసం విక్రయిస్తుండగా స్థానికులు మధిర ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. తొర్లపాడు గ్రామానికి చెందిన కాచబోయిన శివ, కాచబోయిన గోపిరాజులు తెలంగాణ సరిహద్దులో అడవి పందులను పట్టి ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో కోసి విక్రయిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో మధిర ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, బీట్ ఆఫీసర్ విజయ్ కుమార్‌లు అక్కడకు చేరుకొని విక్రయదారులను అదుపులోకి తీసుకున్నారు. శివ, గోపిరాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేతనాలు సకాలంలో చెల్లించాలి




సమావేశంలో మాట్లాడుతున్న టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి పద్మ

**కార్మికుల బీమాను**
**ప్రభుత్వ ఎల్ఐసీకే ఇవ్వాలి**
**కార్మికుల శ్రేయస్సు కోసం**
**ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి**
**టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**ఎస్ఎల్ పద్మ**

ఖమ్మం సంక్షేమ విభాగం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని, కార్మికుల హక్కుల మేరకు అందాల్సిన బీమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో పనిచేసే ఎల్ఐసీ నుంచి ప్రైవేట్ బీమా కంపెనీలకు మార్పులు చేసి కార్మికులను మోసం చేస్తున్నాయని టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్ పద్మ ఆరోపించారు. మంగళవారం ఖమ్మం రామనర్సయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమే మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రులు, మునిసిపాలిటీలు, కేజీబీవీలు, గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల వలే సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. కార్మికుల బీమాను ప్రైవేట్ కంపెనీలకు ఇవ్వటం కారణంగా బీమా చెల్లింపులో సరిగా ఇవ్వటంలేదని చిన్న చిన్న కారణాలను చూపి బీమా సొమ్మును ఎగ్గొట్టుతున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకొచ్చి కార్మికుల హక్కులను కొల్లోయారని వివరించారు. సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగి 46 మంది కార్మికులు చనిపోతే కేంద్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉండకుండా పరిశ్రమ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించిందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. నాయకులు జిల్లా కార్యదర్శి జీ.రామయ్య, డీ.శ్రీనివాసరావు, సీవై.పుల్లయ్య, కే.శ్రీనివాస్, ఆవుల అశోక్, పీ.రాందాస్, శరత్, ఎస్‌కే.లాల్‌మియా, గోసు పుల్లయ్య, పేరబోయిన వెంకన్న, ధారావత్ సక్రు, కంకణాల శ్రీనివాస్, కే.పుల్లారావు, ములకలపల్లి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# 63 కేజీల గంజాయి పట్టివేత

**ఐదుగురిపై కేసు నమోదు... పరారీలో ముగ్గురు**
**ఇద్దరు నిందితుల రిమాండ్, వాహనం సీజ్**
**వివరాలు వెల్లడించిన సీఐ శ్రీలక్ష్మి**

జూలూరుపాడు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 63 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మీ తెలిపారు. మంగళవారం సాయంత్రం జూలూరుపాడులోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. రాజమండ్రికి చెందిన ఏళ్ల భాస్కర్‌రావు, అశ్వాపురం రామచంద్రాపురం గ్రామానికి చెందిన డ్రైవర్ కొండా తేజ్‌కుమార్, నాగరాజు, పూణెకు చెందిన ఏలు, ఒరిస్సాకు చెందిన ఆజాద్ మరో ఐదుగురు వ్యక్తులు కలసి మద్యానికి బానిసై డబ్బులు సంపాదించాలనే ఆశతో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఒరిస్సా రాష్ట్రం నుంచి రూ.35.74 లక్షల విలువ చేసే 63.580 కేజీల గంజాయిని వాహనంలో పూణెకు తరలిస్తున్నారు. అందిన సమాచారం మేరకు జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి తన సిబ్బందితో కలసి మండలంలోని మాచినేనిపేట గ్రామ సమీపంలో సోమవారం సా యంత్రం వాహనాన్ని తనిఖీ చేయగా గంజాయి పట్టుబడింది. ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేశారు. దానిలో ఉన్న తేజ్‌కుమార్, భాస్కర్‌రావులను అదుపులోకి తీసుకుని విచారణ చేసినట్లు తెలిపారు. ఈ విచారణలో ఐదుగురు వ్యక్తులు కలసి గంజాయిని పూణెకు రవాణా చేస్తున్నట్లు వారు అంగీకరించారని తెలిపారు. మద్యానికి బానిసై గంజాయిని రవాణా చేస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, మిగిలిన ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై బాదావత్ రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




వివరాలను వెల్లడిస్తున్న సీఐ శ్రీలక్ష్మి

# కుళ్లిన స్థితిలో.. మృతదేహం లభ్యం

వైరా, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వైరా మండలంలోని స్టేజీ పినపాక గ్రామంలో కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతున్న ఓ మృతదేహం మంగళవారం బయటపడింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జంపాల నాగేశ్వరరావు(64) మృతదేహం కుళ్లిపోయి గుర్తుపట్టడానికి వీల్లేని స్థితిలో దుర్వాసన వెదజల్లుతూ బయటపడింది. తల్లాడ పరిసర ప్రాంతాల్లో హోటళ్లు ఇతర చోట్ల కొద్దిపాటి పనులు చేసి వచ్చిన ఆదాయంతో దేశదిమ్మరిలా తిరుగుతూ అప్పుడప్పుడు స్టేజీ పినపాకలోని తన ఇంటికి వచ్చి వెళ్తుంటాడు. చివరిసారిగా ఈ నెల 2వ తేదీన ఆయన పినపాకలో కన్పించాడు. ఆయన తల్లిదండ్రులు కొన్నేళ్ల కిందట మృతిచెందారు. కొన్ని కారణాలతో భార్య, కుమారుడు, కుమార్తె తల్లాడ మండలం కలకొడిమలో నివాసం ఉంటున్నారు. నాగేశ్వరరావు కుమార్తె తల్లాడ మండలం కేశ్వాపురంలోని తమ బంధువు ఒకరికి ఫోన్‌చేసి తన తండ్రి గత ఐదారు రోజులుగా కన్పించటం లేదని తెలిపిందని, ఒకవేళ వైరా వెళ్తే స్టేజీ పినపాకలో ఆరా తీయమని కోరింది. దాంతో సదరు బంధువు వైరా వస్తూ స్టేజీ పినపాకలోని ఇంటి వద్ద ఆగి నాగేశ్వరరావు ఆచూకీ కోసం ఇంట్లోకి తొంగిచూడగా లోపలి నుంచి భరించలేని దుర్వాసన వెదజల్లటాన్ని గమనించాడు. మూడ్నాలుగు రోజుల నుంచి దుర్వాసన వస్తున్నప్పటికీ ఏదో జంతువు చనిపోయిందని ఆ పరిసరాల్లోని వారు భావించారు. ఆయన ఇంటి లోపలికి చూసిన వ్యక్తి ఈ విషయాన్ని అక్కడి స్థానికులకు తెలిపి పోలీసులకు, కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే పోలీసులు పినపాక చేరుకొని ఇంట్లో చూడగా నులిపోగు లేకుండా కుళ్లిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న నాగేశ్వరావు మృతదేహం కనిపించింది. కుమారుడు ఇతర కుటుంబసభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని తమకు ఎవరిపై అనుమానాలు లేవని, అనారోగ్య కారణాలతో తన తండ్రి మృతిచెందాడని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. దాంతో పోలీసులు కేసునమోదు చేయలేదు. అన్నం ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు స్టేజీ పినపాక వచ్చి ఆ మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఆ గ్రామ సమీపంలోని వైరా నది ఒడ్డునున్న శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు.

## చికిత్స పొందుతూ ఆశావర్కర్ మృతి

సత్తుపల్లిరూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సత్తుపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన జొన్నలగడ్డ వెంకటమ్మ (32) ఆశా కార్యకర్తగా పనిచేస్తుంది. కొంతకాలంగా జరుగుతున్న కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ నెల 21న పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను సత్తుపల్లి, ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స అందించగా మెరుగైన వైద్యం కోసం ఏపీలోని గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్‌కి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. ఆమెకు భర్త రాజా, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ప్రతాపరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



వెంకటమ్మ (ఫైల్)

## రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

**ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న లారీ**

ఎర్రుపాలెం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ సమీపంలో మంగళవారం ద్విచక్రవాహనాన్ని ఓ లారీ ఢీకొన్న ఘటనలో దంపతులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు(54) భార్య రజనికుమారి(50)లు తక్కెళ్లపాడు గ్రామ సమీపంలోని మోలుగుమాడు వైపు ద్విచక్రవాహనంపై ప్రయాణించే క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొనడంతో భార్యభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద పూజా సామగ్రి ఉందని, ఏదో ఆలయానికి వెళ్తూ ఉండగా ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రమేష్‌కుమార్ తెలిపారు.



దంపతుల మృతదేహాలు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మధిర రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన మంగళవారం మధిర మునిసిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బాలసాని మురళీకృష్ణ(35)తాపీ పని చేస్తుంటాడు. ఇతనికి చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన మాధవితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులున్నారు. మూడు ఏళ్ల నుంచి భార్యభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. పలుమార్లు భార్యను తీసుకొచ్చేందుకు పొద్దుటూరు వెళ్లగా వారిద్దరి మధ్య గొడవలు జరిగాయి. సోమవారం తాపీపనికి వెళ్లి వచ్చిన మురళీకృష్ణ ఎప్పటి మాదిరిగానే తల్లిదండ్రుల వద్ద భోజనం చేశాక, రాత్రి పక్కనే ఉన్న తన ఇంటికి వెళ్లి పడుకున్నాడు. మంగళవారం ఉదయం ఎంత పిలిచినా తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చి ఇంట్లోకి చూడగా మురళీకృష్ణ చనిపోయి పడి ఉన్నాడు. దీంతో అతడి తల్లిదండ్రులు చుట్టూపక్కల వారికి విషయాన్ని తెలపడంతో వారంతా తలుపులు పగులగొట్టి వెళ్లి చూడగా మురళీకృష్ణకు పెదాల వద్ద గాయాలై చనిపోయి ఉన్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మధిర టౌన్ సీఐ రమేష్ ఘటనాస్థలాన్ని పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్యభర్తల మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయని, తన కుమారుడి మృతిపై అనుమానాలు ఉన్నాయని తండ్రి బాబు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.






కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మేయర్ నీరజ, కార్పొరేటర్లు

## రాష్ట్ర అథ్లెటిక్స్‌లో కేఎండీసీ విద్యార్థుల ప్రతిభ



ఖమ్మంస్పోర్ట్స్, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఇటీవల మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించారని కళాశాల యజమాన్యం తెలిపింది. ఎస్.గోపీచంద్ 400 మీటర్ల పరుగు పోటీతో పాటు 110హర్డిల్స్, 400 మీటర్ల హర్డిల్స్‌లో ప్రథమస్థానంలో నిలవగా ఎస్‌కే.ఆఫ్రీన్ 800మీటర్ల పరుగు పోటీలో ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను కళాశాల కరస్పాండెంట్ కోటా అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎంవీ. రమణ, పీడీ జే. ఉపేందర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ రంగారావు పలువురు అధ్యాపకులు అభినందించారు.

# కాంట్రాక్టర్‌కు వినాయక చవితి నిధుల పండుగ

- గణేష్ నిమజ్జనం సందర్భంగా నగరంలో ప్యాచ్ వర్క్‌లు
- నాణ్యతలేని పనులతో మళ్లీ కంకరతేలిన రోడ్లు
- వాహనదారులు, పాదచారులు కళ్లల్లో దుమ్ము
- రూ.15లక్షలు వృథా





రాపర్తిసెంటర్ నుంచి బస్ డిపో రోడ్డులో.., ఎన్టీఆర్ సర్కిల్‌లో కంకర తేలిన రోడ్లు

ఖమ్మంకార్పొరేషన్, సెప్టెంబరు9 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి నేపథ్యంలో రహదారుల గుంతలు పూడ్చేందుకు కేటాయించిన నిధులు కాంట్రాక్టర్‌కు పండుగగా మారింది. నాణ్యతలేని పనుల కారణంగా కంకరతేలి, దుమ్ములేస్తోంది. ఫలితంగా వాహనదారుల కళ్లల్లో దుమ్ముపడి వారు ప్రమాదాలకు గురవుతున్నారు. మూడురోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఖమ్మం నగరంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 2వేలకు పైగా విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేశారు. వాటిని సజావుగా నిమజ్జనానికి తరలించేందుకు రహదారులపై ఉన్న గుంతలను పూడ్చేందుకు ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.15లక్షలకుపైగా నిధులు మంజూరు చేశారు. ప్రధాన రహదారులు, సర్కిల్స్‌లో ఉన్న గుంతలను పూడ్చారు. 6వ రాత్రి నిమజ్జనం ఉండగా హడావుడిగా ఒకరోజు ముందు గుంతలు ప్యాచ్ వర్క్ చేపట్టారు. మరుసటిరోజే కంకరతేలి గుంతల మయంగా మారాయి. ప్యాచ్ వర్క్ చేసిన పనులు మరుసటి రోజే లేచి పోయాయి. కంకర తెలిన గుంతల్లో నుంచి దుమ్ము లేచి వాహనదారులు, పాదచారులు, వీధి వ్యాపారుల కళ్లలో పడుతోంది. ఎన్‌టీఆర్ సర్కిల్, బైపాస్ రోడ్డు, రాపర్తి సెంటర్ నుంచి బస్‌డిపో వరకు, కొత్తబస్టాండ్ సెంటర్, కేఎంసీ కార్యాలయం సమీపంలో ఇదే దుస్థితి నెలకొంది. దీంతో నగర ప్రజలు రహదారులపైకి రావాలంటే దుమ్మతో ఇబ్బంది పడుతున్నారు. ద్విచక్ర వాహనాలు, రహదారి వెంట నడుచుకుంటూ వెళ్లే వారి కళ్లలో దుమ్ము పడి ఇబ్బందికి గురైతున్నారు. ప్యాచ్‌వర్క్‌లు కూడా నాణ్యతగా చేయించలేని అధికారుల పనితీరును ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవం కాళోజీ

**మేయర్ పునుకొల్లు నీరజ**

ఖమ్మంకార్పొరేషన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రజాకవిగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంగా కాళోజీ నారాయణరావు తన జీవితాన్ని ప్రజల కోసం త్యాగం చేశారని మేయర్ పునుకొల్లు నీరజ కొనియాడారు. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు 106వ జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి మేయర్ నివాళులర్పించారు. కార్పొరేటర్లు రాపర్తి శరత్‌కుమార్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, పట్టణ ప్రణాళిక అధికారి గంధం వసుంధర, ఉద్యాన అధికారి బెల్లం రాధిక, వార్డు ఆఫీసర్లు, కమిషనర్ చాంబర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఎంపీ వద్దిరాజు క్యాంపు కార్యాలయంలో..**

ఖమ్మంమార్కెట్:ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో కాళోజీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బుడిగం శ్రీను, మాజీకార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం, తోట రామారావు, మున్నూరుకాపు సంఘ రాష్ట్రఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, పాషా, నరేందర్, వసంత, సోమయ్య, చిరంజీవి పాల్గొన్నారు.



న్యూవిజన్‌లో..




రెజోనెన్స్ శ్రీనగర్ కాలనీలో,





నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, త్రివేణిలో..



మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

# ఏదులాపురం అభివృద్ధికి చర్యలు

**రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

ఖమ్మంరూరల్, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): ఏదులాపురం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తెల్దారుపల్లి, మద్దులపల్లి, గ్రామాల్లో పర్యటించారు. పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెల్దారుపల్లి ప్రాంతానికి ప్రజాప్రభుత్వం వచ్చిన 20నెలల్లో రూ.12.35 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.1.44 కోట్లతో ముత్యాలమ్మ గుడి నుండి ధోబీ ఘాట్ వరకు రోడ్డుపనులకు శంకుస్థాపన చేశారు. మద్దులపల్లి ప్రాంతానికి బీటీరోడ్లు, అంతర్గత సీసీరోడ్లు నిర్మించుకున్నట్లు తెలిపారు. ప్రతీ ప్రాంతంలో రోడ్లనిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. అనంతరం తెల్దారుపల్లిలో అర్హులైన 24మందికి ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ చేశారు. మద్దులపల్లిలో 22మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాదబాబు, తమ్మినేని నవీన్,బండి జగదీష్ పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

ఖమ్మంలీగల్, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఖమ్మంబార్‌అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు. సోమవారం రాత్రి ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది ఎం.డి.జహీర్ అలీపై కొందరు దాడిచేసి గాయపరిచిన సంఘటనను ఖండిస్తూ ఈకార్యక్రమం నిర్వహించారు. పలువురు న్యాయవాదులు జహీర్‌అలీని పరామర్శించారు. ఆయనపై దాడిని అన్ని న్యాయవాదసంఘాలవారు ఖండించారు. దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఈమధ్యకాలంలో తరచూ న్యాయవాదులపై దాడి జరగటంపట్ల న్యాయవాదుల రక్షణ చట్టం చేయ్యాలని కోరుతూ విధులు బహిష్కరించారు.

**9 మంది పై కేసు నమోదు**

ఖమ్మంక్రైం: న్యాయవాదిపై దాడి ఘటనలో 9 మందిపై మంగళవారం కేసు నమోదుచేసినట్లు ఖానాపురంహవేలి పోలీసులు తెలిపారు. నగరంలోని ప్రశాంతినగర్‌కు చెందిన న్యాయవాది మహమ్మద్ జహీర్‌అలీ ఇంటిలోనికి మునీరుద్దీన్, సిరాజుద్దీన్‌లతో పాటు మరో ఏడుగురు సోమవారంరాత్రి ప్రవేశించారు. ఆయనపై దాడి చేశారు. దీంతో జహీర్ అలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఖానాపురం హవేలి పోలీసులు తెలిపారు.

# 'శ్రీచైతన్య'లో పైథాన్ ఫర్ ఇంజనీర్స్‌పై వర్క్‌షాప్

ఖమ్మంరూరల్, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): పొన్నేకల్లు పరిధిలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో పైథాన్‌ఫర్‌ఇంజనీర్స్ అనే అంశంపై ఐదురోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్.సాయిగీతిక మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించాలన్నారు. పైథాన్ వంటి విభాగాల్లో ప్రావీణ్యం సంపాదించడం వలన భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మరింత విస్తృతమవుతాయన్నారు. టెక్నాలజీలో వచ్చే మార్పులు సంబంధించిన ఇలాంటి వర్క్‌షాప్‌లను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.లక్ష్మీనారాయణ, బి.టెక్. కంపెనీ ట్రైనర్ యువరాజ్, చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, అకాడమిక్ డీన్ వి.సుదర్శన్, రాజేష్, వైశాలి, చిరంజీవి, ప్రణతి, జ్యోతి పాల్గొన్నారు.

# 'స్ప్రింగ్‌లీఫ్'లో తెలంగాణ భాష దినోత్సవం

ఖమ్మంరూరల్:రాజీవ్‌గృహకల్ప ప్రాంతంలోని స్ప్రింగ్‌లీఫ్ పాఠశాలలో మంగళవారం తెలంగాణ మాతృబాష దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పద్యపఠన పోటీలు నిర్వహించారు. ప్రజాసమస్యలపై గళం విప్పిన చైతన్యకెరటం నారాయణరావు గురించి విద్యార్థులు తెలుసుకోవటం ఎంతో అవసరమని కరస్పాండెంట్ పి.రవిమారుత్ తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి మాట్లాడుతు బాషానైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలంటే ముందుగా మాతృభాషమీద పట్టు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.రవిందర్, హెచ్‌ఎం. మల్లెం ప్రీతి, వి.చందన తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న పార్వతిరెడ్డి

**గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో..**

మండల పరిధిలోని గొల్లగూడెం ఆశ్రమ బాలికల పాఠశాలలో తెలంగాణ బాష దినోత్సవం మంగళవారం నిర్వహించారు. బాల్య వివాహాలు అనే నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం తెలుగు భాషను బోదించే ఉపాధ్యాయులను సన్మానించారు.

## హెచ్‌ఐవీ రోగులపై వివక్ష చూపొద్దు

ఖమ్మంకలెక్టరేట్, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): హెచ్‌ఐవీ రోగుల పట్ల వివక్ష చూపవద్దని ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పీవో డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ రవికుమార్ అవగాహన కల్పించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వివిధ విభాగాల అధిపతులకు హెచ్‌ఐవీపట్ల అవగాహన కల్పించారు. ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపవద్దని సూచించారు. అందరిలాగే వారికి కూడా చికిత్సలు అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీఎంఈమెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.నరేందర్, డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్, డాక్టర్ బి.ఎల్ కిరణ్‌కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్, జిల్లాఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ సభ్యులు డి.సత్యకుమార్, మహమూద్ అలీ, వీరయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి

తిరుమలాయపాలెం, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికి పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ తెలిపారు. మంగళవారం తిరుమలాయపాలెంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మకమిటీలను రద్దుచేసి కార్యదర్శులకు, ప్రభుత్వ ఉద్యోగులకు బాధ్యతలు కలిపించాలన్నారు. అనంతరం ఎంపీడీవో సిలార్‌సాహెబ్‌కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జి.వీరస్వామి, షబ్బీర్, పాల్గొన్నారు.

# పంటనష్ట పరిహారాన్ని అందించాలి

ఖమ్మంమామిళ్లగూడెం, సెప్టెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల భారీ వర్షాలకు జిల్లాలో అనేక పంటలు నష్టపోయాయని, ప్రభుత్వం పరిహారాన్ని అందించి ఆదుకోవాలని టీడీపీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్,వాసిరెడ్డి భాస్కర్‌రావు, లీగల్‌సెల్ రాష్ట్ర నాయకుడు మల్లెంపాటి అప్పారావు డిమాండ్ చేశారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో సమావేశంలో వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు వేలాది హెక్టారుల్లో పంట నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు కనీసం ఎకరాకు 30వేల పరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాయల కోటేశ్వరరావు, నల్లమోతు సత్యనారాయణ, బోయిన వెంకన్న,కర్ణాటి అశ్వనీకుమార్, సామినేని లక్ష్మినారాయణ, తెలుగు యువత నాయకులు మల్లెంపాటి లహరిన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

# చలపతిరావు సేవలు అభినందనీయం

నేలకొండపల్లి, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును గెలుచుకున్న ఆరెగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు/మండల విద్యాధికారి ఇన్‌ఛార్జి బాలిన చలపతిరావు మండలంలో విద్యావ్యవస్థ పటిష్టతకు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని పలు స్వచ్ఛంద సంస్థలు అభినందించాయి. మంగళవారం స్థానిక రావెళ్ల భవన్‌లో చలపతిరావును ఎన్టీఆర్ ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ, భక్తరామదాసు విద్వత్ కళాపీఠం, యూటీఎఫ్, టీపీటీఎఫ్, మహిళా సంఘాలు ఆయన్ను సన్మానించాయి. కార్యక్రమంలో ఏటుకూరి రామారావు, కేవిరెడ్డి, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకటరామారావు, గెల్లా జగన్మోహన్‌రావు, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు తొర్తి గురవయ్య, రావెళ్ళ అరవింద్‌కుమార్, మందడపు శ్రీనివాసరావు, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు తేజావత్ గోవిందరావు సత్యసాయి బాబా ట్రస్టు గెల్లా వెంకటరమణగుప్తా, ఐద్వా నాయకులు, విద్వత్ కళాపీఠం సాధు రాధాకృష్ణమూర్తి, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.



చలపతిరావును సన్మానిస్తున్న దృశ్యం

# మార్కెటింగ్‌శాఖ పెన్షనర్ల నిరసన




అంబేద్కర్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న మార్కెటింగ్‌శాఖ రిటైర్డ్ ఉద్యోగులు

ఖమ్మంమార్కెట్,సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే పెన్షన్ విడుదల చేయాలని కోరుతూ మంగళవారం నగరంలోని అంబేద్కర్ సెంటర్‌లో మార్కెటింగ్‌శాఖ పెన్షనర్లు నిరసన వ్యక్తం చేశారు. జూన్, జూలై, ఆగస్టు ఈమూడు నెలలనుంచి పెన్షన్లు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నామని, అనారోగ్యానికి గురైతే కనీసం ఆసుపత్రికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అధికారులు స్పందించి వెంటనే మూడు నెలల పెన్షన్‌ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లా వెంకటేశ్వర్లు, తాళ్ళూరి విశ్వనాథం, హుస్సేన్, మల్లం ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న చేనేత వస్త్ర ప్రదర్శన

ఖమ్మంఖానాపురంహవేలి, సెప్టెంబరు9 (ఆంధ్రజ్యోతి): నగరంలోని టీటీడి కల్యాణ మండపంలో (పాతబస్టాండ్ఎదురుగా) ఏర్పాటు చేసిన చేనేత వస్త్రకళాప్రదర్శన అమ్మకం మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటుంది. 14నగరాలకు చెందిన చేనేత కారులు తయారు చేసిన ఉత్పత్తులను 50 స్టాల్స్‌కు పైగా అందుబాటులో ఉన్నాయి. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, ప్రింటెండ్ శారీస్, లినెన్ శారీస్, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకీట్లు, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్‌గోల్డ్ జువలరీ వంటివి మహిళలను ఆకట్టుకుంటున్నాయి. ఈప్రదర్శన మరికొన్ని రోజులు మాత్రమే అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు సంజయ్‌జేన్ తెలిపారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి**

నేలకొండపల్లి, సెప్టెంబరు9 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, మండలంలో పార్టీ సత్తాను చాటాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లిలోని కర్నాటి భవన్‌లో జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. బాగం నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భానుప్రసాద్ మాట్లాడుతూ జిల్లా పార్టీ నిర్ణయం మేరకే ఎన్నికల్లో పొత్తులుంటాయన్నారు. బీసీల రిజర్వేషన్ల బిల్లుకు కేంద్రం మోకాలడ్డుతున్నదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐవిచారణ కోరటం స్వాగతించాల్సిన విషయమన్నారు. రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం అందేలా చర్యలు తీసుకోవాలని భానుప్రసాద్ డిమాండ్ చేశారు. సమావేశంలో భాగం నర్సింహారావు, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మాళోతు అయోధ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కనకబండి సీతారాములు, నాయకులు పాలపాటి అశోక్, చావా గణపతిరావు, బాలిన నారాయణ, వల్లాల కృష్ణ, రాయల మాధవరావు, మేకల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్‌గా కట్టెకోల



నేలకొండపల్లి, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్‌గా నేలకొండపల్లికి చెందిన కట్టెకోల వెంకటేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పరంధాములు ఉత్తర్వులు జారీ చేశారు. కొన్ని సంవత్సరాలుగా బుద్ధుడి బోధనలను ప్రచారం చేయటంలో వెంకటేశ్వరరావు కీలకంగా వ్యవహరించాడు. బీఎస్ఐ రాష్ట్ర కమిటీ వెంకటేశ్వరరావు చేసిన సేవలను గుర్తించి కన్వీనర్‌గా నియమించినట్లు పేర్కొన్నారు. జిల్లా కన్వీనర్‌గా నియమితులైన కట్టెకోల వెంకటేశ్వరరావును పలువురు అభినందించారు.

## నేడు కలెక్టరేట్‌లో చాకల ఐలమ్మ వర్ధంతి

ఖమ్మంఖానాపురంహవేలి,సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి బుధవారం కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో జరగనున్నది. ఈ వివరాలను జిలా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్థులు, కుల సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ఇద్దరు బాలికల అదృశ్యం

ఖమ్మంక్రైం,సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): ఇద్దరు బాలికల అదృశ్యమైన సంఘటన సోమవారం అర్ధరాత్రి ఖమ్మం నగర పరిధిలో జరిగింది. నగర శివారు ప్రాంతానికి చెందిన 13ఏళ్ల బాలికలను స్నేహితురాలైన 15 ఏళ్ల మరో బాలిక ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని బయటకు వెళ్దామని తీసుకెళ్లింది. అర్ధరాత్రి సమయమైనా తిరిగి ఇంటికి రాకపోవటంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల ఆరా తీశారు. దీంతో కుటుంబ సభ్యులు నగరంలోని ఖానాపురంహవేలి పోలీసులను ఆశ్రయించారు. సీఐ భానుప్రకాశ్, మహిళా ఎస్ఐ గౌతమి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి: సీపీ

ఖమ్మంక్రైం, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగించుకోవాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమని, లోక్‌అదాలత్‌లతో వర్గాల కక్షిదారులు పరస్పర అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చునన్నారు. రాజీపడదగిన అన్నిరకాల కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం ఉందన్నారు. అందుకుగాను ఈనెల 13నజరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగించుకోవాలని తెలిపారు.

## ప్రేమర్ ఎనర్జీతో సౌర విద్యుత్ సేవలు

**సహావ్యస్థాపకురాలు రాధికాచౌదరి**



ఖమ్మంకార్పొరేషన్,సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగిన విదంగా ఖమ్మంలో ప్రేమర్‌ఎనర్జీ కంపెనీతో సౌరవిద్యుత్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని ప్రేమర్ ఎనర్జీ సహా వ్యవస్థాపకురాలు రాధికాచౌదరి పేర్కొన్నారు. బుధవారం ఖమ్మంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఈవివరాలు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలో విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, నెల్లూరు, కరీంనగర్‌లో విజయవంతంగా సోలార్ యూనిట్లు ఏర్పాటు చేశామని వివరించారు. ఇప్పుడు ఖమ్మంలోను కంపెనీ ప్రారంభించామన్నారు. 100మెగా వాట్లుకు పైగా నివాసాలపై సౌరవిద్యుత్ వ్యవస్థను నిర్మాణం చేశామన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

తిరుమలాయపాలెం, సెప్టెంబరు9(ఆంధ్రజ్యోతి): ఐటీఐ కళాశాలను తిరుమలాయపాలెంలో ఏర్పాటుచేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.స్థానిక బస్టాండ్‌నుంచి తహసీల్దార్‌కు కార్యాలయానికివెళ్లి ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ లూథర్‌విల్సన్‌కు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో పి.సుధాకర్, కె.నవీన్, జశ్వంత్, మౌనిక, రేణుక, స్వాతి, దాసరి మహేందర్ పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి

ZONE

బుధవారం 10 సెప్టెంబరు 2025

● మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ
● వైరా, కొణిజర్ల, కారేపల్లి, ఏన్కూరు , జూలూరుపాడు
● సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూరు, పెనుబల్లి

8

వైరా-మధిర
సత్తుపల్లి

WYRA, MADHIRA, SATHUPALLY


## ఘనంగా సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవం



ఏన్కూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏన్కూరులో మంగళవారం మండల కన్వీనర్ ధీరావత్ సందీప్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం సేవాలాల్ సేనజెండాను ఆవిష్కరించారు. జిల్లా నాయకుడు మూడ్ నాగరాజ్, మాజీ సర్పంచ్ మాలోతు నరసింహానాయక్, మనోజ్‌నాయక్, రమణ, లక్ష్మణ్‌నాయక్, వెంకటేష్‌నాయక్ పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో పోటీపడాలంటే..

- ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి
- సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి



నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సత్తుపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నిజ జీవితంలో ఉన్నతంగా రాణిస్తూ విజయాలు సాధించేందుకు లక్ష్యాలను ఎంచుకోవాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు, వేంసూరు మండలం కందుకూరు కళాశాల విద్యార్థులకు ఆషా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, యూనిఫామ్‌ను కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్‌తో కలిసి ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వంతోపాటు తమ సొంత ఖర్చులతో విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. త్వరలోనే బాలుర, బాలికల కళాశాలలోకు కంప్యూటర్లు తెప్పిస్తున్నామని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని సాంకేతిక రంగంలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, ఎండీ.కమల్‌పాషా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘సీతారామ’ భూ సర్వేను వేగవంతం చేయాలి

- కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్‌యాదవ్



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్

పెనుబల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పెనుబల్లి మండలంలో సీతారామ ప్రాజెక్టు కాల్వల నిర్మాణం కోసం సేకరించిన భూముల సర్వేను వేగవంతం చేయాలని కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్ ఆదేశించారు. మంగళవారం పెనుబల్లి రెవెన్యూ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గౌరారం, పెనుబల్లి, తాళ్లపెంట, టేకులపల్లి, లింగగూడెం గ్రామాల్లో 34.9కిలోమీటర్లు 261ఎకరాలను రెండో ప్యాకేజీగా సేకరించాలని, మొదటి ప్యాకేజీగా గౌండ్లపాలెం, చౌడవరం, మండాలపాడు, బయ్యన్నగూడెం, లింగగూడెం, పెనుబల్లి, అడవిమల్లెల, కారాయిగూడెం, కొండ్రుపాడు, తుమ్మలపల్లి గ్రామాల్లో 57కిలోమీటర్ల మేర 417ఎకరాల 38కుంటలు సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ ఎస్వీనారాయణమూర్తి, డీటీ ఉపేంద్రయ్య, సర్వేయర్ ఈశ్వరి, ఆర్‌ఐలు సక్రు, శ్రీనివాసాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



కాళోజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



కల్లూరులో కాళోజీ వేషధారణలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు



వైరాలో..



తల్లాడలో..



ముదిగొండలో..



పెనుబల్లిలో..



మధిరలో..



ఏన్కూరులో..

కల్లూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కల్లూరులోని తెలంగాణ గ్రామర్ పాఠశాలలో మంగళవారం ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యస్‌కె.ఇస్మాయిల్ మాట్లాడారు.

వైరా: వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థలు సహా పలు కార్యాలయాలు మంగళవారం కాళోజీ జయంతి సందర్భంగా ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంయోగిత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాళోజీ చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఎల్.నవీన జ్యోతి, అధ్యాపకుడు వీరస్వామి నివాళులర్పించారు.

సత్తుపల్లిరూరల్: ఉన్నత విద్యావంతుడైన కాళోజీ తన రచనలతో తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేశారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. కాళోజీ 111వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా 15వ బెటాలియన్‌లో నిర్వహించిన కాళోజీ జయంతి వేడుకలలో సహాయపు కమాండెంట్ రంగారెడ్డి నివాళులర్పించారు.

ఏన్కూరు: మండలంలోని మూలపోచారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం జి.నాగరాజు, డిప్యూటీ వార్డెన్ బి.రవి, ఎం.చందర్‌రావు, డి.వెంకటరమణ , వి.రమేష్ పాల్గొన్నారు.

తల్లాడ: ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సురేష్‌బాబు ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

మధిర: స్వాతంత్ర సమరయోధులు కాళోజి జయంతి వేడుకలను మంగళవారం మధిరలో నిర్వహించారు. కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ రాంబాబు, టౌన్ సీఐ రమేష్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రభాకర్ వారివారి కార్యాలయాల్లో కాళోజి చిత్రపాటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ముదిగొండ: ముదిగొండ రెవెన్యూ కార్యాలయంలో సోమవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తహసీల్దార్ సునీత ఎల్జిబెత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మరమ్మతులు చేయకపోతే పాదయాత్రే..

కొణిజర్ల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయకపోతే సీపీఎం పాదయాత్రకు సిద్ధపడుతుందని ఆపార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం గోపవరం గ్రామశాఖ ఆధ్వర్యంలో గోపవరం నుంచి బస్వాపురం అడ్డరోడ్డు వరకకు దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్వాపురం నుంచి గోపవరం వరకు రోడ్డు మొత్తం ధ్వంసం అయిందని, సంబంధిత అధికారులు ఇంతవరకు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం కోసం భారీ లోడ్లతో తోలకాలు జరపడంతో రోడ్డు మొత్తం ధ్వంసం అయిందని నిత్యం వందలాది వాహనాలు ఆరోడ్డు నుంచి ప్రయాణించాల్సి ఉందని అయినా ఆర్‌అండ్‌బీ అధికారులు, గ్రీన్‌ఫీల్డ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. వైరా ఎమ్మెల్యేతోపాటు జిల్లాలోని మంత్రులు రోడ్డుపైస్పందించాలని ఆయన కోరారు. సీపీఎంసీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, తాళ్లపల్లి కృష్ణ, మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## గ్రేట్‌విజన్ ఆధ్వర్యంలో వీల్‌చైర్ వితరణ




వీల్‌చైర్ అందజేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ

వైరా, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగన్నపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు అంగడాల పుల్లయ్యకు వీల్‌చైర్‌ను లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అందజేశారు. గ్రేట్ విజన్‌క్లబ్ అధ్యక్షుడు జాలా పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన ఈ వీల్‌చైర్‌ను సమకూర్చారు. జాలా పుల్లారావు, లగడపాటి ప్రభాకర్‌రావు, ఉంద్రు శ్యాంబాబు, వరలక్ష్మీ, చింతోజు నాగేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, రామకృష్ణ, మహాలక్ష్మీ, గోపి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## చిమ్మచీకట్లో 100అడుగుల జాతీయ జెండా

- విషాములు, దోమలకు ఆవాసంగా ప్రాంతం



వెలుతురు లేని వంద అడుగుల జాతీయ జెండా ప్రాంతం

సత్తుపల్లిరూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు వెచ్చించి మునిసిపల్ కార్యాలయ భవనం ఆవరణలో నిర్మించిన 100అడుగుల జాతీయ జెండా ప్రాంతం నిర్వహణ లోపంతో నేడు సమస్యలలో చిక్కుకుంది. సత్తుపల్లికే ఆకర్షణగా నిలుస్తున్న ఈ మువ్వనెల జెండాను చూసేందుకు వచ్చేవారికి పచ్చని మొక్కలు దర్శనమిస్తుండగా దోమలు, పాములు స్వైరవిహారంతో భయం మధ్యన ఆహ్లాదాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెబుతున్నారు. కూర్చునేందుకు లాన్ ఏర్పాటు చేసినా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయకపోవడంతో చీకటి కారణంగా సాయంత్రం తర్వాత ఎవరూ రావడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా మద్యం బాబులతోపాటు ఆకతాయిలకు అడ్డాగా మారుతున్న ఈ ప్రాంతంలో వెలుగులు ఏర్పాటు చేయడంతోపాటు ఆహ్లాదంగా మార్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మార్కెట్ చైర్మన్ పదవి కోసం ఆశావహుల ఎదురుచూపు



ఏన్కూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ఆశావహులు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. 2021 జులై నెలలో ఏన్కూరు మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవి కాలం ముగిసింది. అప్పటి నుంచి ఆశావహులు చైర్మన్ పదవికోసం కళ్లకాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఇదే నియోజకవర్గంలోని వైరా మార్కెట్ కమిటీ నూతనపాలకవర్గం మంళవారం ఏర్పాటైంది. దీంతో ఏన్కూరు మార్కెట్ పాలకవర్గాన్ని కూడా త్వరలో ఏర్పాటు చేస్తారని ఊహగానాలు వినిపిస్తున్నాయి. దీంతో చైర్మన్‌పదవి కోసం పోటీపడే వారిలో ఆశలు రేగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కూడా నూతన పాలకవర్గానికి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. అయినా ప్రభుత్వం పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. జిల్లాలో ఖమ్మం తర్వాత రెండో అతిపెద్ద మార్కెట్ ఇక్కడ పత్తి, మిర్చి అమ్మకాలుపెద్ద ఎత్తున జరుగుతాయి. ఈ మార్కెట్‌కు కొణజర్ల, తల్లాడ, కామేపల్లి, జూలూరుపాడు, చంద్రుగొండ, సుజాతనగర్ తదితర మండలాలకు చెందిన రైతులు తమ పంటలు తెచ్చి విక్రయిస్తుంటారు. ఈ ఏడాది మార్కెట్ ఆదాయ లక్ష్యం రూ.4.95 కోట్లుగా మార్కెటింగ్‌శాఖ నిర్ణయించింది. ప్రతిఏటా లక్ష్యానికి మించి మార్కెట్ ఆదాయం వస్తుంది. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ దృష్టి పెట్టి త్వరగా చైర్మన్ నియామకం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## పోలీసుల పర్యవేక్షణలో కూపన్ల పంపిణీ

- సొసైటీ కేంద్రాల వద్ద రైతుల బారులు

కల్లూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) యూరియా కోసం పలు గ్రామాల రైతులు కల్లూరు మండల పరిధిలోని పలు సొసైటీ కేంద్రాల వద్దకు మంగళవారం తెల్లవారు జామునుంచే చేరుకోగా, యూరియా అందక పోవడంతో బాధిత రైతులు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో వైపున మండలంలోని చిన్నకోరుకొండి, పోచారం, యాజ్ఞనారాయణపురం కేంద్రాల వద్దకు తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కూపన్ల కోసం పడిగాపులు పడ్డా పలువురు రైతులకు కూపన్లు అందక నిరాశకు గురయ్యారు. ఇదే సమయంలో గంపెడు ఆశతో యూరియా కోసం పలు గ్రామాల నుంచి రైతులు వందల సంఖ్యలో తరలి రాగా కూపన్ల కోసం తోపులాడుకున్నారు. ఈ సమాచారంతో సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగయ్య, ఎస్‌ఐ హరితలు ఆయా కేంద్రాల వద్దకు చేరకుని రైతులు తోపులాడకుండా సముదాయించారు. ఆయా కేంద్రాల పరిధిలో సాగు భూములకు అవసరమైన మేరకు యూరియా సరఫరా కాని పరిస్థితి. దీంతో ఆయా సొసైటీ కేంద్రాల వద్ద క్యూలైన్లో గంటల తరబడి కూపన్ల కోసం నిరీక్షించారు. చివరకు వ్యవసాయ, సొసైటీ సిబ్బందిలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న యూరియా వరకు మాత్రమే కూపన్ల అందించగా మిగిలిన రైతులు కూపన్లు అందక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో ఏఓ, సిఈవోలపై రైతులు వాగ్వదానికి దిగారు. రైతులు క్యూలైన్లో కూపన్ల కోసం తోపులాడుకోవటంతో పోలీసులు సముదాయించారు. పంపిణీ కేంద్రాలకు సరిపడ యూరియా రానుందున రైతులు తోపులాడుకున్నారు. ఆయా సొసైటీ కేంద్రాల వద్ద నిల్వ ఉన్న యూరియాను పోలీసుల బందోబస్తు మధ్య పంపిణీ చేశారు. మరో సారి ఆయా పంపిణీ కేంద్రాలకు యూరియా సరఫరా అవుతుందని అధికారులు చెప్పటంతో రైతులు శాంతించారు.



పోచారం సొసైటీ వద్ద యూరియా కోసం రైతుల పడిగాపులు

# రైతులపై కేసులను ఎత్తేయాలి



యూరియా పంపిణీపై ఆరా తీస్తున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు

కల్లూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించాలని నిరసన తెలిపిన రైతులపై పెట్టిన పోలీసు కేసులను ఎత్తివేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం చెన్నూరు, యజ్ఞనారాయణపురం గ్రామాల్లో సొసైటీల తరుపున రైతులకు పంపిణీ జరుగుతున్న యూరియాపై రైతు సంఘం బృందం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా యూరియా కోసం క్యూలైన్లో ఉన్న రైతులతో వారు మాట్లాడారు. మండలంలో యూరియా సరఫరా తీరుపై ఏవో రూపా నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ.. ఇరువై రోజుల క్రితం చెన్నూరు సొసైటీలో రైతులు యూరియా కోసం నిరాశతో రోడ్డుపై నిరసన తెలపగా బాధితులైన రైతులు మాదాల వెంకటేశ్వరరావు, రావూరి వెంకటేశ్వరరావు, ఆళ్ల శ్రీకాంత్, దంతాల లక్ష్మయ్య తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఇంత జరిగిన రైతులకు అవరమైన యూరియా సరఫరా కాలేదన్నారు.జిల్లాలో వరి, పత్తి, మిర్చి, ఎక్కువ సాగులో ఉన్న ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఎక్కువగా యూరియా అవసరం ఉందని చెప్పారు. రైతు సంఘం నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, మహిళ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత, రైతు సంఘం మండల అధ్యక్షుడు హనుమతరావు, కార్యదర్శి అంజయ్య, వీరభద్రం, రామనాథం పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బాధ్యులు

సత్తుపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కోట ఇందిర (ఎన్టీఆర్ నగర్‌లోని హైస్కూల్), ఆకుటి రాంబాబు (వేంసూరు పీఎస్)లతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాశ్యతా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. సత్తుపల్లిలో సోమవారం రాత్రి నిర్వహించిన ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీత కోట ఇందిర మాట్లాడుతూ.. తన 35ఏళ్లలో ప్రేరణ కలిగించేలా ఈ సన్మానం తమపై బాధ్యత ఇంకా పెంచిందని, సమాజంలో విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. పిల్లలతోపాటు తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయుల సహకారంతో తాము ఇన్నేళ్ల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నామన్నారు. మధుసూదనరాజు, గోగడ రవి, రమణ, కృష్ణయ్య, అప్పారావు, సత్యనారాయణ, వెల్ది జగన్మోహనరావు, మొరిశెట్టి సాంబశివగుప్త, దొడ్డా రమ, దండు జయ, చెన్నారెడ్డి, జయ, శ్రీనివాసరెడ్డి, కిరణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదకరంగా గుంతలు

పెనుబల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. తల్లాడ-దేవరపల్లి జాతీయ రహదారిపై పెనుబల్లి మండలంలో సుమారు 20కిలో మీటర్ల మేర అనేక ప్రాంతాల్లో పెద్ద పెద్ద గుంతలేర్పడి ద్విచక్ర, ఆటోలు, కార్ల చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. పెనుబల్లి మండలం టేకులపల్లి నుంచి కొత్తలంకపల్లి వరకు రహదారి అత్యంత ప్రమాదకరంగా తయారైంది. కొత్తలంకపల్లి రైల్వే బ్రిడ్జిపైన, లంకపల్లి-కొత్తలంకపల్లి గ్రామాల మధ్య వాగుపై ఉన్న వంతెనపైన , మండాలపాడు సమీపంలోని కట్లేరు వాగుపై, మండాలపాడు-వీఎంబంజర్, టేకులపల్లి గ్రామాల సమీపంలో భారీగా గోతులు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీఎంబంజర్ సమీపంలో భారీగా ఏర్పడిన గోతుల్లో పడి అనేకమంది ప్రమాదాలకు గురవుతుండడంతో ఎస్‌ఐ కె.వెంకటేష్ బారికేడ్లను ఏర్పాటుచేయించారు. కొత్తలంకపల్లి వద్ద రైల్వే బ్రిడ్జిపై కేబుల్ వైర్ల కోసం ఏర్పాటుచేసిన హ్యాంగర్లు కూడా ధ్వంసమై ప్రమాదకరంగా మారాయి. ఈ తరహాలో కొత్తలంకపల్లి-లంకపల్లి గ్రామాల మధ్యనున్న వాగుపై ఏర్పాటుచేసిన వంతెనపై అలాగే లంకపల్లి నుంచి సత్తుపల్లి వెళ్లే వైపు రహదారిలో భారీ గోతులేర్పడ్డాయి. లంకపల్లి నుంచి మండాలపాడు, వీఎంబంజర్ నుంచి టేకులపల్లి వరకు భారీ వాహనాల వల్ల ఏర్పడిన గోతులతో వాహనచోదకులు ప్రమాదాలకు గురైన సంఘటనలు కోకొల్లలున్నాయి. ఈ రహదారిలో ఏర్పడిన గోతులకు అధికారులు మరమ్మతులు చేయించాలని వాహనచోదకులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



వంతెనపై ఏర్పడిన గుంతలు



కొత్తలంకపల్లి రైల్వే బ్రిడ్జిపై ఏర్పడిన గొయ్యి

## చింతకానిలో మోసాల ముఠా..

- ఒంటరి మహిళలే టార్గెట్

చింతకాని, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వామి మాలధారణలతో వచ్చి ఆరోగ్యం బాగుండేందుకు పూజలు చేస్తామని పలువురిని మోసం చేసిన ఘటన మంగళవారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.. అయ్యప్ప స్వామి మాల ధరించిన నలుగురు వ్యక్తులు మధ్యాహ్న సమయంలో పాతర్లపాడు గ్రామానికి వచ్చారు. పున్నం కష్ణవేణి అనే ఒంటరి మహిళ ఇంటికి వచ్చి తాము అయ్యప్పస్వామి భక్తులమని నమ్మపలికారు. ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలకు పూజలు చేస్తామని తెలపడంతో కృష్ణవేణి వారికి బంగారు దిద్దులు ఇచ్చింది. పూజ చేసే ముందు దేవుని తీర్థం తాగమని వారు ఆమె చేతిలో తీర్థం పోశారు. వారు ఇచ్చిన తీర్థం తాగడంతో కృష్ణవేణి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. వెంటనే వారు ఆమె బంగారు ఆభరణాలు తీసుకుని అక్కడ నుంచి ఉడాయించారు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన కృష్ణవేణి తేరుకునేసరికి బంగారు ఆభరణాలు లేకపోవడంతో వారు అపహరించినట్లు గుర్తించి బోరున విలపించారు. అనంతరం గ్రామంలోని మరి కొందరి ఇళ్లకు వెళ్లి పూజలు చేస్తామని చెప్పి కొద్దిపాటి నగదును కూడా తీసుకున్నట్లు, వీరంతా ఒక ముఠాగా జతకట్టి గ్రామాల్లో ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నట్టు సమాచారం. ఈ విషయమై బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘటనపై విచారణ చేపట్టామని ఎస్‌ఐ నాగులమీరా తెలిపారు.

# ప్రమాదకరంగా పాత ఎన్టీఆర్ వరదనీటి కాలువ

సత్తుపల్లిరూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సింగరేణి క్వార్టర్స్-ద్వారకాపూరి కాలనీ మధ్యలోని పాత ఎన్టీఆర్ వరదనీటి కాలువ ప్రమాదకరంగా మారింది. రెండు దశాబ్దాల క్రితం సింగరేణి కారణంగా మూతబడిన ఈ కాలువలో వర్షపు నీరు చేరి మురుగుగా మారింది. ఇక్కడ కోతులు, పందులు, కుక్కలతో పాటు విషసర్పాలకు ఆవాసంగా మారడంతో సమీప ప్రాంతాల్లోని ప్రజలు నానా అవస్థలను ఎదుర్కొంటున్నారు. కాలువలో నీరు ఏళ్లతరబడి మురుగుగా ఏర్పడటంతో పాటు చెత్తాచెదారాన్ని పడవేయడంతో సమీపంలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని, ఏదైనా ప్రమాదం జరిగితేనే పట్టించుకొంటారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ కాలువపై ఏళ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జీ శిథిలావస్థకు చేరగా ఇరువైపులా సుమారు 20 నుంచి 30అడుగుల మేర లోతు ఉండటంతో వచ్చేపోయే వాహనాలతో పాటు చిన్నారులు, వృద్ధులు ప్రమాదవశాత్తూ అదుపుతప్పి పడే అవకాశం ఉంది. దీంతో కాలువను పూడ్చడంతో పాటు జంగిల్ చేపట్టి కోతులు, పందులు, వీధి కుక్కల స్వైరవిహారాన్ని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రమాదకరంగా పాత ఎన్టీఆర్ కాలువపై వంతెన



బ్రిడ్జీకి ఇరువైపులా కాలువలో మురుగునీరు

## చికిత్స పొందుతూ మహిళా కూలీ మృతి

పెనుబల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జామాయిల్ తోటలో గడ్డిమందు కొట్టేందుకు కూలికి వెళ్లి అనారోగ్యానికి గురై ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మహిళా కూలీ మృతి చెందిన సంఘటన ఏరుగట్లలో జరిగింది. గ్రామానికి చెందిన దుబాకుల రమణ(53) గ్రామంలోని లక్కినేని వినీల్ జామాయిల్ తోటలో గడ్డిమందు కొట్టేందుకు పోయిననెల 28వతేదీ నుంచి మూడురోజులపాటు ఇతర కూలీలతో కలిసి పనికి వెళ్లింది. గతనెల 30వతేదీ సాయంత్రం ఇంటికి వచ్చి వాంతులు చేసుకుంటుండగా కుమారుడు రామకృష్ణ సత్తుపల్లి ఆసుపత్రికి తరలించాడు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందింది. మంగళవారం రమణ కుమారుడు రామకృష్ణ పోలీస్‌స్టేషన్ వచ్చి ఆ జామాయిల్‌తోట యజమాని సరైన జాగ్రత్తలు తీసుకోకుండా మందులు స్ప్రేయించి తద్వారా తన తల్లి మృతికి కారణమయ్యాడని, యజమానిపై ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీఎంబంజర్ బస్టాండ్‌కు నూతన శోభ

పెనుబల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నిత్యం వందలాది ఆర్టీసీ బస్సులు వచ్చి వెళ్లే వీఎంబంజర్ బస్టాండ్‌కు జిల్లా అధికారుల ఆదేశానుసారం కంట్రోలర్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టారు. ఆర్టీసీ ఖమ్మం ఆర్‌ఎం, సత్తుపల్లి డీఎం రాజ్యలక్ష్మి ఆదేశానుసారం బస్టాండ్‌లో డ్రెయినేజీని శుభ్రపరిచి నీటిని బయటకు పంపించటంతోపాటు బస్టాండ్ నుంచి రింగ్‌వైపు వెళ్లే రహదారి ఏళ్లతరబడి నడవడానికి వీల్లేకుండా ఉంది. కొద్దిపాటి వర్షానికే నీళ్లు నిలిచి బస్టాండ్‌లోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో మరమ్మతులు చేయిస్తున్నారు.

